TIMES OF VARTHA (26-11-2024)MADKA_times of varha main (13-2).qxd 11/26/2024 6:36 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ మంగళవారం, 26 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 111 పేజీలు 08 వెల : 6/-


# తవ్వుతున్న గ్రావెల్ ఎటు తరలిస్తున్నారో..?





జేసిబితో తవ్వకాలు

- ఎవరికీ తెలియని అయోమయ పరిస్థితి
- టెక్స్ టైల్ పేరుతో గ్రావెల్ తవ్వుతున్నారు
- కెనాల్ కట్ట పూర్తిగా లూటీ చేస్తున్నారు
- ఇప్పటికే కెనాల్ అక్కడక్కడ ధ్వంసం అయ్యింది
- పర్మిషన్ ఉందని చెబుతున్న నిర్వాహకులు
- తవ్వకాలు జరిగేచోట లష్కర్ కనిపించడం లేదు
- ఇదే అదునుగా తీసుకున్న వారి తవ్వకాలకు అడ్డు అదుపు లేదు
- ఇక నిభందనలు ఆ దేవుడికే తెలియాలి
- నిర్వాహకుల ఫిర్యాదుతో అడిగిన స్థానికులపై కేసు నమోదు
- భయాందోళనలో షాపూర్ గ్రామస్తులు, రైతులు
- ఇట్టి విషయమై సంబంధిత అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్:

వరంగల్ జిల్లా సంగెం మండలంలో ఎస్సారెస్పీ కెనాల్ రక్షణ కట్టను ఇష్టారాజ్యం తవ్వుతున్నారు. తవ్వుతున్న గ్రావెల్ ఎటువైపు తరలిస్తున్నారో...? ఎవరికి తెలియని పరిస్థితి చోటుచేసుకుంది. ఇట్టి విషయమై ఎవరైనా ప్రశ్నించాలని చూస్తే, మరో అవకాశం లేకుండా ప్రభుత్వ ప్రోత్సాహంతో టెక్స్ టైల్ పార్కుకు గ్రావెల్ తరలిస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. తరలించే గ్రావెల్ నిజానికి టెక్స్ టైల్ పార్కుకు కాకుండా, వ్యక్తిగతంగా వెంచర్ల వద్దకు తరలిస్తున్నారని వాదన వ్యక్తమౌతుంది. ఇప్పటికే కెనాల్ కట్ట అక్కడక్కడ ధ్వంసం అవుతుందని గమనించిన స్థానికులు నిర్వాహకులను ప్రశ్నించి, తవ్వకాల నిర్వహణను అడ్డుకునేందుకు ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో తవ్వకాల నిర్వాహకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గ్రామస్తులపై కేసు నమోదు చేసినట్లు వాదన వినిపిస్తోంది. తరువాత జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే వద్దకు సమాచారం పోవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామస్తులే కావడం వల్ల వాదనవసరం లేదని చెబుతూ, ఫిర్యాదుదారులను ఎమ్మెల్యే ఒప్పించినట్లు సమాచారం తెలుస్తోంది. నిజానికి చెప్పాలంటే గ్రామస్తులు అభిప్రాయపడడమే కాకుండా తవ్వకాలు చేస్తున్న పరిసర ప్రాంతంలో కెనాల్ పరిస్థితి గమనించి చూస్తే, అసలు విషయం బయట పడుతుందని గ్రామస్తులు భావిస్తున్నారు. వ్యవసాయం తప్ప మరో అవకాశం లేని గ్రామస్తులకు వారి భూముల వద్దకు వెళ్లాలంటే భయ పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని గ్రామస్తులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. వాహనాల ద్వారా కట్ట పూర్తిగా గుంతల మయంగా మారి, వర్షాల కారణంగా పూర్తిగా కట్ట ధ్వంసమై రాకపోకలు చేయాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై స్థానికుల ఆరోపణ ప్రకారం సంఘటన స్థలానికి ఎవ్వరు వెళ్లిన నిర్వాహకులే సెల్ఫోన్ ద్వారా వీడియోలు తీస్తూ, వీడియో కాల్ ద్వారా ఇతరులకు వచ్చిన వారిని చూపెడుతూ, ఎటు వెళితే అటు వెంబడిస్తూ దౌర్జన్యపు వ్యవహారం ప్రదర్శిస్తున్నారు. అసలు అధికారులు ఇచ్చిన పర్మిషన్ ఎంత..? ఎంత తవ్వుతూ తరలిస్తున్నారు....? ఎటువైపు తరలిస్తున్నారు....? అన్న సంగతి ఎవరికీ తెలియని అయోమయ సందర్భం అక్కడ ఏర్పడింది.

మిగతా 9లో..

# అదానీ 100 కోట్లు తిరస్కరణ

- సీఎస్ఆర్ కిందే ఆ గ్రూప్ విరాళాన్ని ప్రకటించింది
- నాపైనా, మంత్రులపైనా దుష్ప్రచారం
- అనవసర వివాదాల్లోకి సర్కారును లాగొద్దు
- ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు : సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని తమ ప్రభుత్వం తిరస్కరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దాన్ని స్వీకరించబోమని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆ గ్రూప్‌నకు లేఖ రాశామని వెల్లడించారు. అదానీ గ్రూప్‌పై అవినీతి, లంచాలు తదితర ఆరోపణల

మిగతా 9లో..

# హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు



జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు

**న్యూఢిల్లీ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు చేసిన భూకేటాయింపులను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేసింది. గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, అధికారులు, జర్నలిస్టుల సొసైటీలకు భూములు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను కొట్టేసింది. కొన్ని వర్గాలకు మాత్రమే భూములు కేటాయించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించింది. ఈ విషయంలో పిటిషనర్‌తో ఏకీభవిస్తున్నట్టు పేర్కొంది. సొసైటీల నుంచి తీసుకున్న డబ్బులను వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశించింది. వడ్డీ రేటును రాష్ట్ర ప్రభుత్వం, ఆర్బీఐ సంయుక్తంగా నిర్ణయించాలని పేర్కొంది. 2008లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి%ూ% ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తులకు భూకేటాయింపులకు సంబంధించి 419, 420, 422, 425, 551 జీవోలు విడుదల చేశారు. ఇవి సమాజంలో కొన్ని వర్గాల వారికి మాత్రమే బేసిక్ రేట్లతో స్థలాలు కేటాయించేలా ఉన్నాయని డా. రావు, వీబిజే చెలికాని, ప్రజా సంఘాలు ఆనాటి ఉమ్మడి హైకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం 2010లో ప్రభుత్వ జీవోను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం, సొసైటీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. అప్పటి నుంచి ఈ కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే.. 2022లో అప్పటి అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, ఇతరులకు గ్రేటర్ పరిధిలో భూకేటాయింపులను నిషేధించాలని వాదించారు. సుదీర్ఘ వాదనల తరువాత ఈ పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించింది. మొత్తం 64 పేజీల తీర్పు కాపీలో కీలక అంశాలను ప్రస్తావించింది. ప్రతివాది కేశవ్ రావు యాదవ్ వాదనలతో ఏకీభవిస్తున్నట్టు వెల్లడించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, జర్నలిస్టుల సొసైటీలకు హౌసింగ్ కోసం

మిగతా 9లో..

# కోల్ ఇండియా క్యాడర్ స్కీములకు మోక్షం కలిగేనా..?




4లో..

# కాంగ్రెస్ దేశంలో కులగణన ఎందుకు చేపట్టలేదు



8లో..

# రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల ఘటనపై ఉద్యమం

## సీఎం లగచర్లకు పోతే ఉరికించి కొట్టేవాళ్లు : మానుకోటలో బీఆర్ఎస్ మహా ధర్నాలో కేటీఆర్



టైమ్స్ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

'అదానీ అల్లుడు, అన్నదమ్ముల కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. గిరిజనులతో మాట్లాడే తీరిక ఆయనకు లేదు.. ఎక్కే విమానం దిగే విమానంతో ఢిల్లీకి 28 సార్లు వెళ్లి వచ్చినా 28 పైసలు కూడా తేలేదు. లగచర్ల గిరిజనులపై జరిగిన దాడిని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ధర్నాలు, నిరసనలతో ప్రజలకు తెలియజేస్తాం. మానుకోట ధర్నా తొలి అడుగు మాత్రమే' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సోమవారం మహబూబా బాద్ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత అధ్యక్షతన నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడారు. నియంతలా విర్రవీగుతూ ఎస్సీ, ఎస్టీ భూములను లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు గిరిజనులు ధర్నాకు తరలి వచ్చారని తెలిపారు. ఫార్మాకు వ్యతిరేకంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, సీఎం సొంత నియోజక వర్గంలోనే తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లగచర్లలో అధికారులకు వ్యతిరేకంగా నిరసన మాత్రం వ్యక్తం చేశారని, అదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళితే అక్కడి గిరిజనులు ఉరికించి కొట్టేవారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలిస్తామన్నారు. సొంత అల్లుడి ఫార్మాసిటీ కోసం పేదల భూములు లాక్కోవడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. 10 రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఏడాది నిండుతుందని, నేటికీ ఏ ఒక్క గ్యారంటీ అమలు కాలేదన్నారు. ధాన్యం బోనస్ బోగస్ అయిందన్నారు. ఆడబిడ్డలకు ఇస్తానన్న రూ. 2500 ఎక్కడా అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రచారంలో తన్నులు తిని వచ్చారని, అక్కడ ఆడబిడ్డలు చైతన్యవంతమై కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారన్నారు. అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనను రాళ్లతో కొడతామని అంటుంటే ఎస్పీ, డీఎస్పీ ఏం చేశారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ మీద మాత్రమే కేసులు పెడతారా కాంగ్రెస్ వాళ్ళ మీద పెట్టరా అని ప్రశ్నించారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న ప్రతి ఒక్కరికీ తెలుసని అన్నారు. లగచర్లలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ అన్యాయం జరిగినా గొంతు విప్పుదామని తెలిపారు. లగచర్ల ఘటన మాదిరిగానే రేపు మానుకోటలో, మిర్యాలగూడ, సాగర్‌లో.. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా జరగవచ్చని చెప్పారు. రాబోయే కాలంలో మానుకోటతో పాటు రాష్ట్రవ్యాప్తం గా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని ఉరికించి ఓట్లతో తరిమి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్ నాయక్, తాటికొండ రాజయ్య, హరిప్రియ నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, గుంతకంట్ల జగదీశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీ చైర్మెన్ ఆంగోత్ బిందు, చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మారినేని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
26-11-2024



## ప్రజావాణికి 95 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన నిర్వహించనున్నట్లు సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అఫీసర్ బి. ధర్మ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ మాట్లాడుతూ... జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని సీబీసీ నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రముఖులు హాజరవుతారన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

**పివైఎల్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో పోస్టర్ల విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి తారాస్థాయికి చేరిందని, ఈ దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనీష్, నవీన్ కుమార్, ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యు) అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి డిమాండ్ చేస్తూ ముద్రించిన ప్రచార పోస్టర్స్ ను జిల్లా కమిటీల ఆధ్వర్యంలో విడుదల చేశారు. నిజామాబాద్ నగరంలో ఎన్.ఆర్. భవన్ కోటగల్లి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందకపోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు, నవంబర్ 30 వరకు హాస్పిటల్లో సర్వేలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు. జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యక్క, సహాయ కార్యదర్శి రమా, పి.వై.ఎల్.జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, జిల్లా నాయకులు దండు మహేష్, రాజేశ్వర్, రాజు మహిళా నాయకులు నర్సక్క, పద్మ, పుష్పలత, అమూల్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, రైతు, ప్రజా సంఘాల నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

**టియుసిఐ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణా పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక రైతు, సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా రేపు జిల్లా కేంద్రంలో కార్మిక రైతు సంఘాల ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఆపాలన్నారు. పెరుగుతున్న ధరలను తగ్గించాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టిలో చేర్చాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న హామీని అమలు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను ఎత్తివేయాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించొద్దన్నారు. పై డిమాండ్ల సాధన కోసం రేపు జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మికులోకానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా నాయకులు కే. సాయన్న, రవి, గంగాధర్ పాల్గొన్నారు.




# న్యాయవాదిపై దాడి ఖండించిన బార్ అసోసియేషన్

**దుండగులను అరెస్టు చేసి డిమాండ్ కు తరలించాలి**

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ పై ఖాన్ బ్రదర్స్ భౌతిక దాడి చేయడాన్ని నిరసిస్తూ జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ హాల్ లో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రోడ్ ప్రాతంలో ఉన్న న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయ స్థలాన్ని అమ్మివేయాలని లేదంటే చంపివేస్తామని బెదిరించి ఆదివారం ఖాసీమ్ కార్యాలయంలో ఉన్న సమయంలో అర్షద్ ఖాన్, ముజఫర్ ఖాన్, ముజాయిద్ ఖాన్ దాడి చేసి తీవ్రంగా గాయపరచడం, వారి గుండాగిరిచేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఖాన్లపై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయని వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాసీమ్ కార్యాలయం స్థలాన్ని అమ్మాలని దుర్మార్గపు చర్యకు దిగడం సహించారానిదని ఆయన అన్నారు. నేరపూరిత కుట్రచేసి, ఒక ప్రణాళిక ప్రకారం హిసించడం ఖాన్ బ్రదర్స్ క్రూరత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. నిజామాబాద్ నగరంలో ఖాన్ సోదరుల మాఫియా రౌడీఇజం అకృత్యాలు, అరాచకాలు నిజామాబాద్ నగరంలో పెరిగిపోయారని, తక్షణమే అరికట్టాలని, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని నగరంలో శాంతిభద్రతలు కాపాడాలని, రాష్ట్రంలో న్యాయవాద ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని జగన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను ఎదుర్కోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం తయారు చేస్తున్నదని తెలిపారు. భూమిని అమ్మడం, అమ్మకపోవడం భూయాజమని ఇష్టమని, అమ్మలేదని భౌతిక దాడులు చేయడం అన్యాయమని అన్నారు. ఖాన్ బ్రదర్స్ క్రూరత్వంపై సమగ్ర నేరవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్, పరుచూరి శ్రీధర్ తదితరులు మాట్లాడుతూ ఖాసీమ్ కు అండగా న్యాయవాద సమాజం అండగా నిలబడుతుందని తెలిపారు. ఖాసీమ్ తమ్ముడు, న్యాయవాది మహమ్మద్ షాదుల్లా, ఖాసీమ్ కుమారుడు, న్యాయవాది మహమ్మద్ ఖాలీద్, ఖాన్ బ్రదర్స్ హింసించిన తీరును వివరించారు.



### ఏసిపికి ఫిర్యాదు..

సమావేశం అనంతరం వందల సంఖ్యలో న్యాయవాదులు జిల్లాకోర్టు ఆవరణ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. తిలక్ గార్డెన్, గాంధీ చౌక్, అహ్మది బజార్ మీదుగా ఖిల్లా రహదారి పక్కన గల న్యాయవాది మహమ్మద్ ఖాసీమ్ కార్యాలయం చేరుకుని కార్యాలయంను పరిశీలించారు. తిరిగి ర్యాలీగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా, పులాంగ్ చౌరస్తా నుంచి ప్రగతి ఆసుపత్రికి చేరుకుని వైద్య చికిత్స పొందుతున్న ఖాసీమ్ ను పరామర్శించారు. అక్కడి నుంచి నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకటరెడ్డి కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దాడికి పాల్పడిన ఖాన్ బ్రదర్స్ ను వెంటనే అరెస్ట్ చేయాలని, నేర విచారణను త్వరితగతిన పూర్తి చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పాల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు అపూర్వ, గంగోనే కవిత, మానిక్ రాజు, కృష్ణనంద్, ఆశ నారాయణ, పడిగెల వెంకటేశ్వర్, మాజీ పిపి మధుసుధన్ రావు, హరిప్రసాద్, వి. భాస్కర్, శ్యామ్ బాబు, అయ్యూబ్, షాదుల్ల, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు గౌరవించబడిన చోట దేవతలు పూజింపబడతారు

**సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజంలో ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలను పూజింపబడతారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి అన్నారు. కుటుంబంలోని మహిళల మధ్య సఖ్యత సమన్వయం ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తలేవని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గల జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ హింస వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ నిర్వహించ బడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ట్రైనీ కలెక్టర్ సాకేత్ కుమార్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో మహిళకు ఓ గొప్ప స్థానం ఉందని, మహిళలను గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. ఎక్కడైతే స్త్రీ గౌరవింపబడుతుందో అక్కడ దేవతను పూజించినట్టని వారు చెప్పారు. కానీ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైతే కుటుంబంలో అమ్మాయి అబ్బాయి అని తేడా చూపిస్తూ పెంచడం వలన కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెప్పారు. ఎప్పుడైతే తల్లిదండ్రులు ఆడవారి పట్ల గౌరవంగా ఉండడం గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్ధతులు నేర్పినట్లయితే అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు. అదేవిధంగా కుటుంబంలో కుటుంబ పెద్దలను పిల్లలు గౌరవిస్తే అది చూసి ముందు తరాల పిల్లలు కూడా గౌరవించడం నేర్చుకుంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని వారు చెప్పారు. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన ఇంట్లో పెద్దలు మంచి చెడు చెప్పకపోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతా రని తెలిపారు. సుమారు కొన్ని వేల కేసులు గృహహింస కేసులు, వరకట్న వేధింపుల కేసులు నమోదు కావడం బాధాకరంగా ఉందని న్యాయమూర్తి పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని కేసులు నమోదు కావడానికి కారణం కూడా ఇంట్లో పెద్దలు చిన్నపాటి సమస్యలు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం కలుపుకొని పోవడంతో కేసుల వరకు వెళ్ళవని వారు చెప్పారు. అనవసరంగా కేసుల బారిన వెళ్లి ప్రశాంతమైన జీవితాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. ఒక కుటుంబం నిలవాలంటే ఇంటి పెద్దల బాధ్యత ముఖ్యంగా ఉంటుందని మరోసారి గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు మహిళలు ప్రదర్శించిన నాటక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. పలువురు మహిళలను అలాగే నాటక ప్రదర్శన చేసిన చిన్నారులను మరియు వివిధ రంగాల్లో సేవలు అందించే మహిళ లను ఘనంగా సన్మానించారు. వీరిలో వైద్య రంగం డాక్టర్ రోహిణి, న్యాయవాది వసంత కుమారి, టీచింగ్ ఎన్. విమల, సమాజ సేవా రంగంలో లక్ష్మి దేవి, స్పోర్ట్స్ రంగంలో శ్రీవాణి, పరిశ్రమిక రంగంలో లత లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సఖి అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, కౌన్సిలర్లు, సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వరలక్ష్మి కి సాహిత్యంలో జాతీయ స్థాయి చతుర్ముఖ సింహా అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





జిల్లాకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వరలక్ష్మి జాతీయ స్థాయి చతుర్ముఖ సింహా అవార్డును అందుకుంది. శ్రీ ఆర్యన్ సకల కళా వేదిక, శ్రీ గౌతమేశ్వర సాహితీ సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా కరీంనగర్ జిల్లాలోని ఫిలిం భవన్ లో విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు జాతీయ స్థాయి చతుర్ముఖ సింహా అవార్డు లను అందజేశారు. నిజామాబాద్ జిల్లా లోని డొంకేశ్వర్ మండలం, తొండాకూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వరలక్ష్మి 500 లకు పైగా కవితలు, 280 పైగా చిత్రాలు, 20కి పైగా పాటలు, 30 కథలు రాసి సాహిత్యంలో రాణిస్తున్నందున జాతీయస్థాయి చతుర్ముఖ సింహా అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దూడపాక శ్రీధర్, ముఖ్య అతిథి డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, గౌరవ అతిది పొర్ల వేణుగోపాల్ రావు కాసారం, కళాభారతి సీనియర్ బ్యూటీషియన్ లావణ్య, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామానికి చెందిన యువకుడు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించడంతో ఆయువకున్ని సన్మానించారు. గ్రామానికి చెందిన నగునూరి కొము రవ్వ, హన్మయ్య దంపతుల కుమారుడు విజయ్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా ప్రభుత్వ ఉద్యోగమును సాధించాడు. ఈమేరకు సోమవారం జంబూద్వీప జనజాగృతి ఆధ్వర్యంలో శాలువాలతో,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జంబూద్వీప జనజాగృతి సభ్యులు వినోద్ సంతోష్ లు మాట్లాడుతూ... బాపూనగర్ గ్రామం నుండి విజయ్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగరీత్యా ఇంకా ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీనివాస్, రంజిత్, మాణిక్యం, స్వామి, వెంకటి, రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-11-2024


# లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలి

**మహిళల హక్కులు కల్పించడానికి సమిష్టిగా కృషి చేయాలి**

**సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అనిశెట్టి రజిత**




టైమ్స్ఆఫ్ వార్త–వర్దన్నపేట:
మహిళ హక్కులను కల్పించడానికి సమిష్టి కృషి అవసరమని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, రచయిత్రి, సామాజిక వేత్త అనిశెట్టి రజిత అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళలపై హింస వ్యతిరేక దినం వైట్ రిబ్బన్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబం నుండి ఆడ, మగ తేడా లేకుండా సమాన పరిస్థితి కల్పించాలని అన్నారు. మహిళలపై, ఆడ పిల్లల పైన జరుగుతున్న హింస, వేధింపులు, అత్యాచారాలు ప్రధాన సమస్యలని, మహిళల భద్రత మన అందరి భాద్యత అని అన్నారు. లింగ ఆధారిత హింస కుటుంబాలలో, సమాజంలో, పనిచేసే చోట ఎక్కువ కనిపిస్తుంది అని, ఎన్నో అవరోధాలు ఎదుర్కొని మహిళలు అత్యున్నత స్థాయిలను అందుకుంటున్నారని అన్నారు. మహిళల హక్కులు నిర్వీర్యం కాకుండా చూడాలని, ప్రాథమిక హక్కులు కూడా కోల్పోతున్నారన్నారు. మహిళల హక్కులు కల్పించడానికి సమాజంలోని వ్యక్తులు, వ్యవస్థలు సమిష్టి కృషి, సమన్వయం అవసరం అని అన్నారు. సర్వోదయ సంస్థ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ మహిళ హక్కులను కల్పించడమే మహిళా సంక్షేమమం అని, మౌనాన్ని వీడి గళం ఎత్తి, ఏకమైనప్పుడే సమానత్వం సాధిస్తామని అన్నారు. సమాన హక్కులు, భాగస్వామ్యంతో స్త్రీ, పురుష సమానత్వం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలో స్ఫూర్తిని ఇచ్చే విధంగా, వారి హక్కులను కాపాడేందుకు, హింసను నిర్మూలించే విధంగా నవంబర్ 25ను జరుపుకుంటున్నామన్నారు. 1960లో మీరాబెల్ సిస్టర్స్ హత్య ఆధారంగా స్త్రీ హింస వ్యతిరేక దినం –వైట్ రిబ్బన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. 1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్యసమితి మహిళా హింసా వ్యతిరేకత గురించి అవగాహన కల్పించాలని అధికారికంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. వర్దన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ నవంబర్ 25నుండి డిసెంబర్ 10వరకు 16రోజులు మహిళా క్రియాశీలక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ప్రత్యేకంగా మహిళ హక్కులు, సంక్షేమం కోసం పని చేయాలని హక్కులు కాపాడతామని, హింసని వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ లలిత, సువర్ణ, నీరజ, మాధవిలత, సర్వోదయ సిబ్బంది ఇందిర, ఫీల్డ్ ఆఫీసర్స్ రవీందర్, అక్తర్, వాణి, నరేష్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రత్న అవార్డు గ్రహీత కిషన్‌కు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉత్తమ సేవలు అందించిన టీజీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ దేశ రత్న అవార్డు అందుకున్న సందర్భంగా విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడియాల రవీందర్ ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. టీఎన్జీవో అధ్యక్షునిగా, ఉద్యోగ జేఏసీ చైర్మన్ గా ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ అరుదైన అవార్డు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కిషన్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆశయ్య, పండరినాథ్, రాజారాం, స్వామి దాస్, అమృత్ కుమార్, ప్రసాద్, నారాయణరెడ్డి, గంగా కిషన్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఎ.ఎన్.ఎం.లకు రాత పరక్ష లేకుండా రెగ్యులరైజ్ చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరినీ ఎటువంటి అర్హత పరీక్షలు నిర్వహించకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో 2000 నుంచి నేటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎ.ఎన్.ఎమ్.లు రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని దశాబ్దాల తరబడి దశలవారి ఆందోళన, పోరాటాలు, నిరవధిక సమ్మెలు చేస్తున్నారన్నా సమ్మెల సందర్భంగా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. గతంలో సమ్మె సందర్భంగా ఎ.ఎన్.ఎమ్.ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 2న మెమో నెం. 7716/జి/2023–1 ద్వారా ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటి ఎ.ఎన్. ఎమ్.లతో సమావేశం జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని మెమోలో పెర్కొన్నారని తెలిపారు.ఈ కమిటి ఇప్పటి వరకు సమావేశం కాలేదని, పైగా ఈ కమిటి రిపోర్టు లేకుండానే 2024 డిసెంబర్ 29వ తేదిన రాత పరీక్ష ఉంటుందని ప్రకటించడంతో ఎ.ఎన్.ఎమ్.లు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ త్రిసభ్య కమిటీని ఎ.ఎన్.ఎమ్.లతో సమావేశ పరిచి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎ.ఎన్.ఎమ్.లకు రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని, సర్వీసు వెయిటెజి 50 మార్కులు ఇవ్వాలని, వయోపరిమితిని ఎత్తి వేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎక్స్రేషియ, ఆరోగ్య భీమ సౌకర్యం కల్పించాలని, జనాభా ప్రతిపదికన సబ్ సెంటర్లను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఏఎన్ఎం జిల్లా నాయకురాలు ప్రమీల, పుష్ప, కవిత, సావిత్రి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం





**జిల్లా బ్యాడ్మింటన్ అసోషియన్ అధ్యక్షుడు కర్నాటి వాసు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయనీ, రాష్ట్రంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోషియేషన్ ప్రోత్సహి స్తుందని నిజామాబాద్ జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నాటి వాసు అన్నారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సహృద్భావ వాతావరణానికి బాటలు వేస్తాయన్నారు. నిజామాబాద్ మండలంలోని మోపాల్ గ్రామంలో గల నిజామాబాద్ ఫిట్ నెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెన్స్ డబుల్స్ ఓపెన్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ – 2024 క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.వి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి బి. గంగాధర్ గౌడ్, నిర్వహణ కార్యదర్శి కే. శ్రీనివాస్ గౌడ్, టోర్నీ స్పాన్సర్ డాక్టర్ హరికృష్ణ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం బిజయ్ కుమార్, కిరణ్, డాక్టర్ జక్క రవి, కలీం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్విజ్ పోటీలు దోహదం

**భవిష్యత్తులో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించాలి**

**ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీ విద్యార్థులను భాగస్వాములు చేయాలి**

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




క్విజ్ పోటీలు నిర్వహించడంతో విద్యార్థుల్లో మేధో శక్తితో పాటు ఉల్లాసవంతానికి దోహదపడుతుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్ అన్నారు. మేరా యువభారత్, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సుభాష్ నగర్ లోని నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో వివిధ కళాశాలలకు చెందిన 14 బృందాలు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. 10 రౌండ్లలో రాజ్యాంగము, సైన్స్ టెక్నాలజీ, జనరల్ నాలెడ్జ్ ఇతర రంగాలకు సంబంధించిన ప్రశ్నలకు యువతి యువకులు పోటాపోటీగా సమాధానాలతో ఉత్సాహపూరిత వాతావరణంలో పోటీలు పూర్తయ్యాయన్నారు. ఈ పోటీలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఈ క్విజ్ పోటీ ఎంతగానో ఉపయోగపడతాయని, ఇంకా ఏదో తెలుసుకోవాలనే ఆసక్తిని విద్యార్థుల్లో పెంచుతుందని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన నెహ్రూ యువ కేంద్ర బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో డివిజన్ స్థాయిలో కూడా మరిన్ని పోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు అందరినీ భాగస్వామ్యం చేయాలని వారు సూచించారు. విశిష్ట అతిథిగా హాజరైన ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు హక్కులతో పాటు విధులను కూడా ఇచ్చిందని, హక్కులను వాడుకుంటున్న మనం విధులను కూడా నిర్వర్తించాలని, అందుకోసం ఈ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సంకల్పం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పోటీల నిర్వాహకురాలు ఎన్ వై కే కోఆర్డినేటర్ బి. శైలి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించబడుతున్న ఈ క్విజ్ పోటీల ముఖ్య ఉద్దేశము రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడం కోసమేనని తెలిపారు. ఈ పోటీలలో కాకతీయ మహిళా జూనియర్ కళాశాల బృందం ప్రథమ స్థానం, ఎస్.ఆర్ కళాశాల బృందం ద్వితీయ స్థానంలో నిలిచారు. పోటీలలో పాల్గొన్న వారందరికీ మేరా యువభారత్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు, నూతన సంవత్సర డైరీని అందించారు. ఈ కార్యక్రమంలో పలు జూనియర్ కళాశాల సిబ్బంది, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సమస్యల పరిష్కరిస్తే ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారు

**ఈ పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు, మహారాజ్, కాన్షిరాం నామకరణం చేయాలి**

**ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజలకు అవసరమైన విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదింటిని ప్రభుత్వం ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తారని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద ధర్మ సమాజ్ పార్టీ ధర్నా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 90% పైన పేద, మధ్యతరగతి వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, బీసీ ప్రజలు ఉన్నారు.. అంటే దాదాపు ఒక కోటి కుటుంబాలు ఉన్నాయని, నేడు వీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధానంగా విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ 5 సమస్యలను పరిష్కరించడం ద్వారా తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో శాంతి సామరస్యాలతో జీవిస్తారని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముందు ఈ 5 డిమాండ్ లను ప్రస్తావించారు. ప్రజలందరికీ కే జీ నుంచి పీ జీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలని, ప్రజలందరికీ చేసు కోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధి అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పిం చాలని, తద్వారా వారి ఆర్థిక స్థితిని మెరుగు పడుతుందన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంతో నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలని,ఈ ఐదు పథకాలకు పూలే, అంబేద్కర్, సాహు, మహారాజ్, కాన్షిరాంల పేర్లు పెట్టి ప్రభుత్వం పగడ్బందీగా అమలుచేసి రాష్ట్రంలో పేద మధ్యతరగతి ప్రజలుగా బ్రతుకుతున్న ప్రజల జీవితాలలో సామాజిక సాంస్కృతిక, ఆర్థిక మార్పుని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఐదు డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ 5 డిమాండ్లను పరిష్కరించడం ద్వారా మన నిజామాబాద్ జిల్లాలలో కూడా 90 శాతం పేద మధ్యతరగతి వర్గాల ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సుమన్, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు రాజేశ్వర్, మురళి, ప్రశాంత్, వివిధ మండలాల అధ్యక్షులు సుభాష్, మహేష్, గంగాధర్, మైపాల్, మహేష్, శ్రీకాంత్, ఉమేష్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త –మాక్లూర్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఆంధ్ర నగర్) 2005.. 06 10వ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని 18 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకోవడం చిన్ననాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు నాటి విద్యా బోధన వల్లే నేడు ప్రభుత్వ ప్రైవేటు పారిశ్రామిక విదేశాల్లో స్థిరపడి ఉన్నామని, దీనికి విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీర్వాదం వల్లే ఈ స్థాయిలో ఉన్నామని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులను రాందాస్, వెంకటరామిరెడ్డి,షాదుల్లా, కరుణశ్రీ, శ్రీని వాస్, రాంప్రసాద్, గురువులను ప్రత్యేకంగా సన్మానించి, గురువుల ఆశీర్వాదములు పొందినారు. ఈ కార్యక్రమం ఆర్గనైజేషన్ బి.సురేష్, జి.సుధీర్, జానీ భాష ట్రాఫిక్ సందీప్, అనిల్, శైలజ, స్రవంతి, మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బి. శివ

**విద్యారంగ సమస్యలపై పోరాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు బి. శివ రెండవసారి ఎన్నికయ్యారు. ఈనెల 22 నుంచి 24 తేది వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్పూర్ నగరంలో 70వ జాతీయ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలలో బి. శివ రెండవసారి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా రెండవసారి ఎంపిక చేసినందుకు గర్వపడుతున్నాను అన్నారు. తన బాధ్యతకు సహకరించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, ఏబీవీపీ ఇందూరు విభాగ్ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. విద్యారంగ సమస్యలపై, విద్యార్థుల శ్రేయస్సు కోసం మరింతగా పనిచేస్తానన్నారు. జాతీయవాద విస్తరణ కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-11-2024



# జాతీయ చేపల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

### దేశంలోనే తొలి ఫిష్ పాండ్

### దేశ విదేశాలకు ఎగుమతి

### మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
జిల్లాలోని గుడిపేట ఎల్లంపల్లి ప్రాజెక్టు పక్కన జాతీయస్థాయి చేపల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం ముద్ర వేసిందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఆదివారం ఆయన మత్స్య, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పక్కన చేపల సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గుర్తింపు పొందిన కొరమీను చేపల పెంపకం కు కేంద్రం 45 కోట్లు, రాష్ట్రం 15 కోట్ల వ్యయం చేయనున్నట్లు తెలిపారు. 30 ఎకరాల్లో చేప పిల్లల పెంపకం చేపట్టనున్నామన్నారు. అదేవిధంగా 50 ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఏర్పాటుకు కేంద్రం 35 కోట్లు, రాష్ట్ర 25 కోట్లు కేటాయించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మంచిర్యాలకు ఇటువంటి సువర్ణ అవకాశం దక్కిందని తెలిపారు. దేశంలోని ఇది తొలి ఫిష్ పాండ్ అని, ఈ ఫిష్ పాండ్ లో పెంచిన చేపలు దేశ విదేశాలకు ఎగుమతి అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఫిష్ పాండ్ ను ఎల్లంపల్లి వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించడం నియోజకవర్గ అభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని తెలిపారు. ఫిష్ పాండ్ వల్ల మత్స్యకారులకు, స్థానికులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పటికే హాజీపూర్ మండలం వేంపల్లి వద్ద ఇండస్ట్రియల్ ప్రాంగణం ఏర్పాటుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మత్స్య, నీటి పారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
ఈరోజు లగచర్ల ఘటనకు వ్యతిరేకంగా గిరిజనులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు మేఘ్యాతండా నుంచి కదం తొక్కిన పార్టీ శ్రేణులు. సోమవారం మాజీ మంత్రులు రెడ్యానాయక్, మానుకోట బీఆర్ఎస్ అధ్యక్షులు కవిత ల ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండలంలోని మేఘ్యాతండా గ్రామం నుంచి మహాధర్నకు సోషల్ మీడియా అధ్యక్షుడు బాధావత్ సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా మహాధర్నకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ లంబాడీలపై దాడులు చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని, నిలబడబోదని భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీ దేనని దిమా వ్యక్తం చేశారు. గెలిసి సంవత్సర కాలం పూర్తికావస్తున్నప్పటికీ పిడికెడు మట్టి కూడా పోయలేకపోయారని ఏదేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను అమలు చేసి కాంగ్రెస్ నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్యానాయక అభిమానులు గ్రామ అధ్యక్షులు భూక్య చిరంజీవి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్, వీరన్న, కృష్ణ, రెడ్డి, రఘు, శ్రీకాంత్, భద్రు, బిక్కు, లాల్ సింగ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**
విద్యుత్ సబ్ డివిజన్ ఎడపల్లి పరిధిలోని బోధన్ రూరల్ ఎడపల్లి మండలం రెంజల్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నేడు నిర్వహించనున్నట్లు ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ ప్రభాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బోధన్ రూరల్,ఎడపల్లి మండలం,రెంజల్ మండలాల గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక బోధన్ లోని భీముని గుట్ట వద్ద నేడు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సెక్షన్ రూరల్ ఆఫీసులో ఉంటుందని,విద్యుత్ వినియోగదారులు హాజరుకావాలనికోరారు. ఈవిద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో నిజామాబాద్ ఫోరం సభ్యులు ఎరుకల నారాయణ టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్, రామకృష్ణ ,కిషన్, రాజాగౌడ్ టీజీ ఎన్పీడీసీఎల్ మెంబర్లు హాజరుకానునట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే ను కలిసిన 317 బాధితులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




స్థానికత ఆధారంగా 317 జీవో వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగ వాళ్లకు వారి వారి సొంత జిల్లాకు పంపించాల్సిందిగా రాష్ట్ర జయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు లేఖ అందజేశారు. ఈ సందర్భంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి లేఖ అందజేశారు. ఎమ్మెల్యేను కలిసి న వారిలోగంగా నర్సయ్య, రజాక్ పాషా, పండరి మహేశ్వర్, రాజు,నవీన్ కుమార్, పద్మావతి, రాధాదేవి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**
సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో , విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమత, ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ వినీత్ లు అధికారులను ఆదేశించారు.సోమవారం ఫుడ్ సేఫ్టీ హెల్త్ క్యాంప్ లో భాగంగా బోధన్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, వంటలను ఆమె పరిశీలించారు. విద్యా బోధన, హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమానికి వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొన్ని ఆహార పదార్థాలను పరిశీలన నిమిత్తం తీసుకు వెళ్ళారు. ఈ తనిఖీలలో సివిల్ సప్లై అధికారి నిఖిల్ రాజ్, వైద్య సిబ్బంది నిర్మల, ఆశా వర్కర్లు ఉన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
చింతకాని లో బంధం చిన్న గణపతి భార్య వెంకట్రావమ్మ దశ దిన కార్యక్రమం లో పాల్గొన్ని శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాల్ల దుర్గా ప్రసాద్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా క్యాడర్ స్కీములకు మోక్షం కలిగేనా...?

### శాంపిలింగ్ మజ్దూర్ల ఎదురుచూపులు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**
సింగరేణిలో ఉత్పత్తి విభాగంలో పనిచేసే కార్మికులకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో గ్రేడ్ కోల్పోకుండా కాపాడడంలో శాంప్లింగ్ మజ్దూర్లకు అంతే ప్రాధాన్యత ఉంటుంది. వీరికి 9వ వేజ్ బోర్డులోనే క్యాడర్ స్కీమును అమలు చేయాలని నిర్ణయించినా సింగరేణిలో మాత్రం అమలుకు నోచుకోలేదు. ఇంతకుముందు గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికేఎస్ కోల్ ఇండియాకు వెళ్లి వచ్చి మరి మెరుగైన క్యాడర్ స్కీమ్ అమలు చేస్తామని అన్ని, క్యాడర్ స్కీములను అంత ఇంతో సవరించినా శాంప్లింగ్ మజ్దూర్ల కు మాత్రం పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని చెప్పవచ్చును. శాంప్లింగ్ మజ్దూర్ లు ముఖ్యంగా ఓసీపి లు, సిహెచ్పీ లు, అనలైటికల్ ల్యాబ్ లలో పనిచేస్తుంటారు. ఓసీపి లు, సిహెచ్పీ లలో శాంప్లింగ్ చేయడం శాంప్లింగ్ మజ్దూర్ల పనైతే, ల్యాబ్లో మాత్రం గ్రేడింగ్ నిర్వహణలో కెమిస్ట్ లకు సహాయంగా ఉంటూ ప్రధాన పాత్ర పోషిస్తారు. ల్యాబ్ లలో కెమిస్ట ఆధ్వర్యంలో శాంప్లింగ్ మజ్దూర్ చేసే గ్రేడింగ్ వలనే వినియోగదారులకు గ్రేడింగ్ నిర్ణయించి వచ్చిన గ్రేడ్ ఆధారంగా వినియోగదారులు బొగ్గు ధరలు చెల్లిస్తారు. అటువంటి కీలక విభాగంలో పనిచేస్తున్న శాంప్లింగ్ మజ్దూర్ లకు అటు ఉత్తమ కార్మికుని ఎంపికలోను, ఇటు క్యాడర్ స్కీం విషయంలోనూ తీరని అన్యాయము జరుగుతుంది. పూర్తిస్థాయిలో ఒక దగ్గర ఎక్కువ మంది పని చేయకపోవడం తోనే మమ్మల్ని ఎవరు పట్టించుకోవడంలేదని శాంప్లింగ్ మజూర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వాలిటీ వారోత్సవాలు నిర్వహిస్తున్న యాజమాన్యం ఉత్తమ కార్మికునిగా మాత్రం క్వాలిటీ విభాగం వారిని ఇప్పటివరకు పూర్తిస్థాయిలో గుర్తించకపోవడం గమనార్హం.

### డెసిగ్నేషన్ మార్పుకై ఎదురుచూపులు


పదవ తరగతి అర్హతతో పరీక్ష నిర్వహించి శాంప్లింగ్ మజ్దూర్ కు ఎంపిక చేయడం జరుగుతుంది. అనంతరం ఖాళీలను బట్టి వారిని సిహెచ్పి లు, ల్యాబ్ ు, ఓసీపి లలో విధులు కల్పిస్తారు. టీబీజీకేఎస్ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఖాళీలు ఉంటేనే శాంపిల్ అసిస్టెంట్ కేటగిరీ 2గా మార్చేలా ఒప్పందం చేసుకోవడంతో మిగిలిన వారికి పదోన్నతి వచ్చిన, క్యాటగిరి 2 శాంప్లింగ్ మజ్దూర్ గానే ఉండిపోవాల్సి వస్తుంది. అనంతరం మళ్లీ 7 సంవత్సరాలకు అదనపు ఇంక్రిమెంట్ లభిస్తుంది. కానీ కోల్ ఇండియాలో మాత్రం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక ఇంక్రిమెంట్ వచ్చేలా, మరియు డిసిగ్నేషన్ మారేలా ఒప్పందం ఉన్నా సింగరేణిలో అమలు చేయడానికి గెలిచిన సంఘాలు శాంప్లింగ్ మజ్దూర్ ల సంఖ్య తక్కువ ఉండడంతో వీరిని చిన్న చూపు చూస్తున్నాయని సింగరేణిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్వీస్ మొత్తం చేసిన మజ్దూర్ గానే దిగిపోతున్నామని పదవ తరగతితో పరీక్ష నిర్వహించినా డిసిగ్నేషన్ లో మజ్దూర్ ఉండడంతో వీరిని కొన్ని ప్రదేశాలలో మజ్దూర్ లుగా సైతం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాంపిలింగ్ డెసిగ్నేషన్లో ఉన్న యూనియన్ నాయకులు సైతం తమ డెసిగ్నేషన్ మార్పుకై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి తమ డెసిగ్నేషన్ మార్పునకు ప్రయత్నం చేస్తే న్యాయం చేసిన వారు అవుతారని కోరుకుంటున్నారు. యాజమాన్యం నిర్ణయించిన గ్రేడును కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తూ, సంస్థకు లాభాలు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న శాంప్లింగ్ మజ్దూర్ లకు ఖాళీలతో సంబంధం లేకుండా శాంపిల్ అసిస్టెంట్ కేటగిరీ-2 గా మార్చాలని కోరుకుంటున్నారు. దీనివలన యాజమాన్యంపై ఎటువంటి ఆర్థిక భారం పడకున్న శాంప్లింగ్ మజ్దూర్లకు డెసిగ్నేషన్ మారడంతో కొంత లబ్ధి చేకూరే అవకాశాలు ఉన్నాయి.




సింగరేణి ప్రధాన కార్యాలయం, కొత్తగూడెం ఫైల్ ఫొటో

### క్యాడర్ స్కీం అమలులో గుర్తింపు సంఘాలు విఫలం

**గుర్రం ప్రదీప్ కుమార్**
**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్)**
**మందమర్రి ఏరియా కార్యదర్శి**



కోల్ ఇండియాలో అమలవుతున్న క్యాడర్ స్కీములను సిం గరేణిలో ఉద్యోగుల కార్మికులకు అమలు చేయడంలో సింగ రేణిలో గెలిచిన కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయి. సింగరేణి లాభాలలో భాగస్వామ్యం అవుతూ, బొగ్గు గ్రేడింగ్లో కీలకంగా వ్యవహరిస్తున్న శాంప్లింగ్ మజ్దూర్ లను యాజమాన్యం చిన్నచూపు చూడడం తగదు. ఇప్పటికైనా గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ జరగనున్న స్ట్రక్చర్ సమావేశాల్లో కోలిండియా అమలవుతున్న క్యాడర్ స్కీములు సింగరేణిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటూ, శాంప్లింగ్ మజ్దూర్ లకు కోలిండియా మాదిరిగా క్యాడర్ స్కీమును చేయాలని బిఎంఎస్ గా డిమాండ్ చేస్తున్నాం.

### కోల్ ఇండియా క్యాడర్ స్కీం అమలు చేయాలి

**రామగిరి రామస్వామి**
**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్**
**(సిఐటియు) మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు**



జేబీసీసీఐ ఒప్పందంలో ఉన్న ఏఐటియుసి ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఉన్నందున నవంబర్ 28న జరిగే స్ట్రక్చర్ సమా వేశంలో కోలిండియాలో అమలు చేస్తున్న క్యాడర్ స్కీమును సింగరేణిలోని శాంపిలింగ్ మజ్దూర్ లకు అమలు చేసి, సింగరేణికి లాభాలు రావడంలో ముఖ్య భూమిక పోషిస్తున్న శాంపిలింగ్ మజ్దూర్ లకు తగిన ప్రాధాన్యత కల్పించి ఉత్తమ కార్మికులుగా గుర్తించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)గా డిమాండ్ చేస్తున్నాము.

## మృతుల కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ



**టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:**
అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాట బోయిన వెంకటయ్య, అదే గ్రామానికి చెందిన గాదె ఎల్లయ్య అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతుల స్వగృహానికి చేరుకొని పార్థివ దేహాలను సందర్శించి భౌతిక కాయాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, నాయకులు డబ్బా శ్రీనివాస్, బొల్లెపల్లి పరమేశ్వర్, కొత్తూరి మధుకర్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అమలుకు కృషి


**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ తెలిపారు. సోమవారం ఏరియాలోని ఏరియా స్టోర్ లో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 28న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో కొత్తగూడెంలో సెంట్రల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశంలో పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కోలిండియా మాదిరిగా సింగరేణి యాజమాన్యమే భరించాలని, కార్మికులకు సొంతింటి కలను సాకారం చేయాలని, పదోన్నత పాలసీ తదితర డిమాండ్లపై సమావేశంలో యజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. అదేవిధంగా ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో సైతం ఏరియా స్థాయి డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టడం జరిగిందన్నారు. అవి సైతం అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏరియా స్టోర్స్ సమస్యలపై స్టోర్స్ డివైజిఎం పైడిశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కే ఓదెలు, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎగ్గేటి రాజేశ్వరరావు, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్పి శర్మ, నాయకులు బియ్యాల తిరుపతి, సదానందం, రామకృష్ణ, వెంకటేష్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-11-2024


## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



### లబ్ధిదారులకు అందజేసిన తుంబూరు దయాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరిక సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ పిలుపునిచ్చారు. జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్తా కిసాన్ మోర్చా సంయుక్తంగా ఇచ్చిన నిరసన కార్యక్రమ పిలుపులో భాగంగా సోమవారం జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఓసిపి లో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు మహేందర్ మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను, అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు-2012ను రద్దు చేయాలని, 73 షెడ్యూల్ పరిశ్రమల జిఓ లను సవరించి, పెరిగిన ధరలకు అనుగుణగా కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతుందని ధ్వజమెత్తారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మారుస్తూ, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలు చేయాలని చూస్తున్నారని, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ఆదానీ, అంబానీ లాంటి వారికు కట్టబెట్టడానికి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా సింగరేణికి ఇవ్వాల్సిన బొగ్గు బ్లాక్ లను వేలంపాటలో కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని, సింగరేణిని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా నూతన విద్యుత్ సవరణ బిల్లు-2022ను తెచ్చి, మెజార్టీ ప్రజలకు విద్యుత్ అందకుండా, మరల చీకటి అంధకారంలోకి నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జిఓ లను గెజిట్ చేయకపోవడం వల్ల, ఆ పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక వచ్చే అరకొర జీతాలు సరిపోక, కార్మిక వర్గం అల్లాడిపోతున్న, అవేవీ పట్టనట్టు కార్పొరేట్ సేవల్లో మునిగిపోతున్న బిజెపి మోడీ ప్రభుత్వానికి రైతు, కార్మిక, ప్రజా ఐక్య పోరాటాలే బుద్ధి చెప్పే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వియన్స్ డ్రైవర్ యూనియన్ (సిఐటియు) పిట్ అధ్యక్షులు కాసీపేట రాజేశం, సంపతి, సమ్మన్న, నరేష్, శ్రీనివాస్, కుమార్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం.. దివ్యాంగుల పాలిట శాపం

### చీరలు కట్టుకొని బస్సు ఎక్కి వినూత్న నిరసన తెలిపిన దివ్యాంగులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం అవిటితనంతో బాధపడే వికలాంగుల పాలిట శాపంగా మారిందని, వికలాంగులకు కేటాయించిన సీట్లలోను మహిళలే కూర్చొని ఆధిపత్యం చెలాయిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో చీరెలు కట్టుకొని బస్సు ఎక్కి ఆధార్ చూపించి దివ్యాంగులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఆర్టీసీలో తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి వికలాంగుల సీట్లలో కూర్చొని ఆధిపత్యం చేసే సకలాంగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఆడవారి ఉచిత ప్రయాణం వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే గుర్తించి తమకున్న ఒక సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం శుభ పరిణామమే అయినా అది వికలాంగుల పాలిట శాపంగా మారి వికలాంగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోయారు. ఆర్టీసీ బస్సు అంటేనే వికలాంగులు భయపడేలా మహిళలు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించి ఆర్టీసీలో వికలాంగులకు ఉన్న ప్రస్తుత సీటుతోపాటు అదనంగా మరో రెండు సీట్లు కేటాయించి, వెంటనే ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్టబోయిన శ్రీనివాస్, రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడికి మాతృ వియోగం

### పరామర్శించిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

టైమ్స్ఆఫ్ వార్త-హన్మకొండ:



హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డికి మాతృ వియోగం జరిగింది. సోమవారంవెంకట్రాం నరసింహరెడ్డి తల్లి సౌదామిని అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను వెంకట్రాం రెడ్డి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

## ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, పట్టణ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని ఆయుర్వేద వైద్యశాలలో నిర్వహించూ ఉచిత యోగ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో సోమవారం ప్రభుత్వ ఆయుష్ సంస్థ ప్రారంభించిన ఉచిత యోగ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆయుష్ సంస్థ నియమించిన యోగ టీచర్లు ఉదయం 6 గంటల నుండి 7 వరకు అదేవిధంగా సాయంత్రం 6 గంటల నుండి 5 గంటల వరకు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, ప్రజలందరు వినియోగించుకోవాలని సూచించారు. ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ నీరజ మాట్లాడుతూ, ఉచిత యోగ శిక్షణ తరగతులతోపాటు, ఆయుర్వేద వైద్యశాల సేవలను సైతం ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటిస్తూ, దీర్ఘకాలం మందులు లేకుండా జీవించి, ఆరోగ్యం జీవించాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతబస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య, బర్ల సదానందం, యోగా శిక్షకుడు కొంపల్లి రమేష్ కుమార్, నాకోటి వెంకటేశ్వర్లు, తుంగపిండి రాజేష్, యోగ శిక్షకులు రజిత, శైలజ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూపకల్పన ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భారత రాజ్యాంగ రూపకల్పన ప్రాముఖ్యతను ప్రభుత్వాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె సూచించారు. సోమవారం మంగళవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూప కల్పనకు 299 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయగా,అందులో 15 మంది మహిళలకు చోటు దక్కడం విశేషమన్నారు. దేశంలో స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం,సమన్యాయం, ప్రజాస్వామ్యం పరిడవిల్లడానికి రెండేళ్ల 11 నెలల 18 రోజులపాటు శ్రమించిన అనంతరం అఖండ భారత్ కు లిఖిత రాజ్యాంగాన్ని అందించారని, నవంబర్ 26,1949న అప్పటి రాజ్యాంగ పరిషత్ దీనికి ఆమోదం తెలిపిందని వివరించారు. నేటి యువతకు రాజ్యాంగ దినోత్సవం అనేది ఉందని అసలేంత మందికి తెలుసునని ప్రశ్నించారు. అందరికీ జనవరి 26 న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్న రోజు మాత్రమే తెలుసునని, నవంబర్ 26 ప్రత్యేకత, దాని వెనుక గల ప్రాముఖ్యత చాలా తక్కువ మందికి తెలుసునన్నారు.అటువంటి వారికి దీని ప్రాముఖ్యతను తెలియజేయడానికి ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు అడ్వకేట్ మారపాక మల్లేష్, ఆడెపు సురేందర్, నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ లు పాల్గొన్నారు.

## చలో కొత్తగూడెంని విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న సులబ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిర్వహించు చలో కొత్తగూడెం కార్యక్రమానికి సులబ్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ఐఎఫ్టియు నాయకుడు ఎండి జాఫర్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 30, 40 సంవత్సరాలుగా సులభ కార్మికులు సులభ కాంప్లెక్స్ దగ్గర ఉండి, విధులు నిర్వహిస్తున్న వారికి ఎలాంటి సౌకర్యాలు సింగరేణి యాజమాన్యం కానీ, సులభ యాజమాన్యం కానీ కల్పించడం లేదని ఆరోపించారు. సులభ్ కార్మికులకు వెంటనే సీఎంపిఎఫ్, వైద్య సౌకర్యం, బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు నవంబర్ 27న చలో కొత్తగూడెం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సులభ్ కార్మిక సంఘం నాయకులు మహేశ్వరి, సునీత, అజయ్, కనకయ్య లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి మాతృమూర్తి అంతిమయాత్రలో పాడె మోసిన ఎమ్మెల్యే నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-హసన్ పర్తి:





కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి మాతృమూర్తి అంతిమయాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాడె మోసారు. హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తల్లి పింగిలి సౌదామని మరణించగా సోమవారం ఎమ్మెల్యే నాగరాజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్ర పాల్గొని పాడే మోసారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు, మహిళ, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ

### ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశం పట్ల భక్తిశ్రద్ధలు కలుగుతాయని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన స్టాండర్డ్ జడ్జింగ్ క్యాంప్ స్కౌట్ అండ్ గైడ్స్ కార్యక్రమానికి ఆయన ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఈ క్యాంప్ పిల్లల్లో క్రమశిక్షణ దేశం పట్ల భక్తిశ్రద్ధలతో పాటు స్కౌటింగ్ స్కిల్స్, టీం వర్క్, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం లాంటివి నేర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ క్యాంప్ నవంబర్ 25 నుండి నవంబర్ 27 వరకు మూడు రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి ల నుండి మొత్తం 65 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, మాస్టర్లు భాస్కర్, శక్తి కుమార్ పొద్దర్, కృష్ణకుమార్, శ్రీనివాస్, శ్రావణ్, కల్పలత, కరిష్మా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే గుర్తింపు ఎన్నికల్లో ఏఐఆర్ఎఫ్ ను గెలిపించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైల్వే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో వంద సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్(ఏఐఆర్ఎఫ్)ను కార్మిక వర్గం గెలిపించాలని ఫెడరేషన్ అనుబంధ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి పి రవీందర్ కోరారు. గుర్తింపు ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆయన బెల్లంపల్లి బ్రాంచ్ పరిధిలో ఉన్న రైల్వే కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో యూనియన్ జెండా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వంద సంవత్సరాల చరిత్ర గల ఏఐఆర్ఎఫ్ కార్మిక లోకానికి డిఏ, బోనస్ లాంటి చారిత్రాత్మక విజయాలు సాధించడంతోపాటు అనునిత్యం కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో 8వ వేతన సంఘం ఏర్పాటు, ట్రాక్ మెన్ లకు ఎనిమిది గంటల పని విధానం, పాత పెన్షన్ స్కీం, ఎల్డీసీఈ ఓపెన్ టు అల్ వంటి సమస్యల పరిష్కారం కోసం యూనియన్ పోరాడుతుందని, వాటిని తప్పక సాధిస్తుందని కార్మికులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు నవనీత్ సింగ్, సనత్ నగర్ బ్రాంచ్ కార్యదర్శి ఢిల్లీ రావు, బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్ నాగరాజు, కార్యదర్శి సాంబశివుడు, కోశాధికారి షాక్ ఇన్ మీనా, ఆఫీస్ బేరర్లు బి రమేష్, వివేక్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు టిపి లక్ష్మణ్, జీలుకర రామ్మూర్తి, కళ్ళ ప్రభాకర్ లు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 26-11-2024
6

# ప్రజల మౌలిక అవసరాల కోసం చేసే పోరాటంలో అందరూ కలిసి రావాలి

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్**

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:





ప్రజల కనీస అవసరాలు అయినా మౌలిక వసతుల కోసం చేసే ప్రతి పోరాటంలో ప్రజా సంఘాలు సామాజిక వాదులు అందరూ కలిసి ఉద్యమించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల మౌలిక అవసరాలైన విద్య, వైద్యం, ఉపాధి కల్పన, ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం భూమి, 200 గజాలలో ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి హాజరై మాదిగల ఐక్య సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర నాయకులు జన్ను రాములు మారపల్లి ఎల్లయ్యలతో కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ నేటికీ కూడా ఇండ్లు, గుంట భూమి లేని అటువంటి అనేకమంది ఎస్సీ, ఎస్టీ, బీసీలలో, ఓసీలలో కూడా ఉన్నారని, వారందరికీ ఇంటి నిర్మాణం చేపట్టిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని వారన్నారు. విద్య, వైద్యంలో ఏరోజైతే కార్పోరేట్ వ్యవస్థలో, రాజకీయ నాయకులు వ్యాపారాలు మొదలుపెట్టారో అప్పటినుండి ప్రజల యొక్క జీవన ప్రమాణాలు చాలా ఇబ్బందులకు గురయ్యాయని, పాలకులే పీడించేవారుగా నేడు వ్యాపార రంగంలోకి వెళ్లిన తర్వాత పేదవారు అత్యంత పేదవారుగా, ఉన్నవారు ఇంకా ధనికులుగా మారుతున్నారు తప్ప పేదరికం నిర్మూలన అనేది జరగడం లేదు. ఇలాంటి తరుణంలో కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు. ఈ ఐదు డిమాండ్ల పరిష్కారంలో ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, అభ్యుదయ వాదులందరూ కలిసి మౌలిక వసతులు ఏర్పాటులో ఉద్యమించాలని మిద్దెపాక రవీందర్ విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రజా సంఘాలుగా న్యాయమైన డిమాండ్ల కోసం వారి వారి జెండాల వారి వారి సంఘాల ఆధ్వర్యంలో చేసే ప్రతి న్యాయమైన పోరాటంలో తాము కలిసి నడుస్తామని అందరిని కలుపుకొని పోవడం కోసమే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం ఏర్పడిందని తెలిపారు.

# ఫంక్షన్ హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పోచారం శ్రీనివాస్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కొల్లూరు నాగారం గ్రామాల ప్రజలు ఫంక్షన్హాల్లు సద్వినియోగంచేసుకోవాలని వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ మండలంలోని కొల్లూరులో 40లక్షలతో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ను 50 డబుల్బెడ్రూమ్లనుప్రారంభించారు. బాన్సువాడ నియోజకవర్గం లో 120 ఫంక్షన్ హాల్ మంజూరు చేశానన్నారు. కొల్లూరు కు 3. 50 కోట్ల వివిధ పనులకు మంజూరు చేశానని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు నీటి ట్యాంకు ను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి ,వెంకన్న ,ఎజాజ్ ,నార్ల సురేష్, మధుసూదన్ రెడ్డి, శ్రవణ్, శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు, పాల్గొన్నారు.

# కొలుగూరి దశరథ నూతన గృహ ప్రవేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల లింగస్వామి**

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం ఫలక్నామ కాలనీకి చెందిన కొలుగూరి దశరథ నూతనంగా గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉప్పల లింగస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహ్మ,సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు,మూసాఖాన్,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస సమారాధన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున కార్తీకమాస సమారాధన భోజనాలు కార్యక్రమం పాతర్లపాడు గ్రామంలో జరిగినది .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబాలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకోవడం జరిగింది. అనంతరం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షులు నాగు బండి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగినది .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు ,ఖమ్మం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడిపల్లి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు గొల్ల రాధాకృష్ణమూర్తి , వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కడివెంటి శ్రీనివాస్, ఖమ్మం కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, జిల్లా ఆర్యవైశ్య మహిళ నాయకురాలు గళ్ళ కృష్ణవేణి, రాయల ఈశ్వరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కొదుమూరి జగన్నాథం ,బుర్ల లక్ష్మీనారాయణ, కొత్త వెంకటేశ్వరరావు ,కొంచెం కృష్ణారావు, కుంకుమల మృత్యుంజయరావు కోడుమూరు మోహన్ రావు, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు ,ట్రెజరర్ కొండ దుర్గా శంకర్ ,మాజీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, జవ్వాది వీరాంజనేయులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ పెనుగొండ రామారావు, సలహాదారు వనమా సూర్యం , మండల నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల ధనుంజయ్ ,తేలుకుంట్ల ఓంకార్ ,యాద రామారావు, నాకు బండి శివకుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ ,కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కనికచర్ల రాజారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సత్యనారాయణ స్వామి వ్రతాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాతర్లపాడు గ్రామంలో సోమవారం రోజున కార్తీకమాస సమారాధన భోజనాలు కార్యక్రమం , సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకోవడం జరిగింది. ఖమ్మం కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మాజీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, ,తేలుకుంట్ల ఓంకార్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# శ్రీ మార్కండేశ్వర దేవస్థానములో ఘనంగా కార్తీక దీపోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానములో సోమవారం ఘనంగా కార్తీక దీపోత్సవం కార్యక్రమము మహిళా భక్తులచే నిర్వహించారు. మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో చివరి సోమవారం రోజున శివలింగానికి అభిషేకం మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివ నామాలతో మార్మోగింది అనంతరం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం,కోశాధికారి ఏలే నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య,గంజి రాములు, పున్న విజయ్ కుమార్ మాకం రామకృష్ణ, సురపల్లి రాములు మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్ కుమార్, సురపల్లి జవహర్ సింగం భాస్కర్ పద్మశాలి కుల సంఘ పెద్దలు దువ్వ అంజయ్య, వంగర రఘు, సోలాపురం వెంకటేశం, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు



# కేటీఆర్‌కు ఘనంగా స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



మహబూబాబాద్ గిరిజన మహాధర్నకు బయలుదేరిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మార్గమధ్యలో యాదాద్రి జిల్లా.చౌటుప్పల్ వద్ద ఘనంగా స్వాగతం పలికిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి .

# పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ షాపు

**ముఖ్య అతిథిగా వచ్చి షాపు ఓపెనింగ్ చేసిన తుంగతుర్తి సీఐ శ్రీను**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన మెడికల్ షాప్ ను సోమవారం తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన మందులు సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. షాపు యజమాని కడెం సైదులు రమణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, ఏపీఎం రాంబాబు సీసీ గడ్డం గిరి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆర్ఎంపీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సారు మా ఊరి రోడ్డును జర తోంగి చూడండి

**పార్టీలు మారుతున్న రాజకీయాలు మారుతున్న మా రోడ్డు తలరాత మాత్రం మారడం లేదు**


టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న



తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం పస్తాల గ్రామం నుండి వేలిశాల ఎక్స్ రోడ్ కి పోయే దారి గుంతలమయంతో అధ్వానంగా మారింది ఇది గతంలో డ్రాంబర్ రోడ్డు ఈ రోడ్డు 20 కిలోమీటర్ల మేర డ్రాంబర్ అనేది ఎక్కడ కూడా కనిపించదు. అదేవిధంగా పస్తాల ఊర్లో నుండి పసునూరు స్టేజ్ మోడల్ స్కూల్ కు వెళ్లే దారి కూడా మనుషులకు నడవరాకుండా మారింది. స్కూల్ పిల్లలు నిత్యం అదే దారిలో వెళుతూ గుంతలలో జారిపడి గాయాలయి యూనిఫామ్ నోట్ బుక్స్ తడిసిన దాఖలాలు మరెన్నో అని మోడల్ స్కూల్ పిల్లలు, గవర్నమెంట్ స్కూల్ పిల్లలు ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులకు మోడల్ స్కూల్ ముందు ఉన్న బురద గుంటలో ఇరుక్కొని కిందపడి దెబ్బలు తలిగాయి అని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దగాపడ్డ మా ఊరు రోడ్డు, కాంగ్రెస్ పాలనలోనైనా మా ఊరు బాగుపడుతుందని కలలు కన్నాము. కంకర మయంగా మారిన ప్రస్థాల స్టేజి నుండి ఊర్లోకి పోయే రోడ్డు. వాహనదారులకు వర్షం పడ్డప్పుడు రోడ్డు ఎక్కడ ఏ విధంగా ఉందో తెలియని పరిస్థితి దీని ద్వారా యాక్సిడెంట్లు జరుగుతున్న. పట్టించుకోని అధికారులు , రాజకీయ నాయకులు, ఊరు నిండా ఏమి ఏమి లీడర్లు ఉంటారు కానీ, అభివృద్ధిలో మాత్రం శూన్యం. అయ్యా ఎమ్మెల్యే గారు,ఇకనైనా మా పస్తాల గ్రామం కు రోడ్డు వెంటనే మంజూరు చేయించి వాహనదారుల కష్టాలను గ్రామ ప్రజల తలరాతలను తీర్చాలని పస్తాల గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, భూమిపూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో 2 టు బిహెచ్కె పిఎస్ఆర్ కాలనీ నుండి అగ్రికల్చర్ ఫీల్డ్ వరకు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. బాన్సువాడ గ్రామీణ మండలం కొల్లూరు గ్రామ శివారులో 40 లక్షల రూపాయలతో నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్నుప్రారంభించి ప్రభుత్వ నిధులతో నిర్మించిన 50 డబుల్బెడ్రూం ఇళ్లనులబ్ధిదారులకు అందించిలబ్ధిదారులకుశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూంఇండ్లలబ్ధిదారులు తమసొంత ఇంటికలను నెరవేర్చినందుకు పోచారంకిధన్యవాదాలు తెలిపిశాలువాతోసన్మానించారు. అనంతరం బీర్కూర్ మండలం బరంగ్ఎడ్గి గ్రామంలో బైపాస్ రోడ్డు నుంచి కోటి డెబ్బై(1.70) లక్షల రూపాయలతో బరంగ్ఎడ్గి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలోపోచారం మాట్లాడుతూ.. కొల్లూరు గ్రామంలో..నియోజక వర్గంలో 120 జనరల్ ఫంక్షన్ హాళ్లు నిర్మించాం. ఇప్పటి వరకు అన్ని కలుపుకుని కొల్లూరు గ్రామానికి 3.50 కోట్ల నిధులు మంజూరు చేశాను. కొల్లూరు, నాగారం గ్రామ ప్రజలకుఅందుబాటులోఉండడానికి 40 లక్షల రూపాయలతోజనరల్ ఫంక్షన్ హాల్ నిర్మించాం. ఫంక్షన్ హాల్ మీ అందరిది, దీనిని పరిశుభ్రంగా ఉంచుకోవాలసిన బాధ్యత కూడా మీ అందరిది,ఈ ఫంక్షన్హాల్లుప్రతిఒక్కరికీఅందుబాటులో ఉండే విధంగా చూడాలని ఇరుగ్రామాలనాయకులకుతెలిపారు. అర్హులైనప్రతిఒక్కరికీఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాము. ఈ కొల్లూరు శివారులో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆర్టీవో కార్యాలయం నిర్మాణం మ స్టేట్ వెర్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 10 వేల మెట్రిక్ టన్నుల గిడ్డంగి నిర్మాణంబరంగ్ ఎడ్గి గ్రామంలో.. మన గ్రామ అవసరాల కోసం మీరు ఏం అడిగిన ఆనాటి నుండిఈనాటివరకువీలైనంతవరకు మీరు కోరిన ప్రతిది మంజూరు చేశాను అదిగుడులు, బడులు, రోడ్లు, బ్రిడ్జీలు,డబుల్ బెడ్ రూం ఇండ్లు,డ్రైనేజీలు, జనరల్ ఫంక్షన్ హాల్ లు ఇలా ప్రతిది మంజూరు చేశాను. ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పంచాయితీ రాజ్ విభాగంలో ఉన్నటువంటి రోడ్లకు నిధులు కేటాయించారు, అందులోనుండే ఈ కోటి డెబ్బై లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసుకున్నాం. మన గ్రామం చాలా పెద్దది, గత ప్రభుత్వంలో 109 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశాము. ఇంకా గ్రామంలో సొంత ఇల్లులేనినిరుపేదలుఉండచ్చు,వారి కోసంఈప్రభుత్వంలోఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5లక్షలరూపాయలు మంజూరు చేస్తాము. ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంటులోకి జమ చేయడం జరుగుతుంది. దళితులకు,గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 6 లక్షల రూపాయలు మంజూరు అవుతాయి అవి తిరిగి కట్టవలసిన అవసరంలేదుపూర్తిగా 100 శాతం సబ్సిడీ. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంకా ఎంత మంది సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారుఉంటేపేర్లుఇవ్వండిమంజూరు చేస్తాము .మన గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తిఅయ్యింది, బోనస్ 500 రూపాయలు కూడా రైతుల ఎకౌంటులోకి వస్తున్నాయి. సకాలంలో నాట్లు వేసుకున్నాము ఎటువంటి నష్టం లేకుండాపంటను అమ్ముకున్నాం, యాసంగి పంటకు కూడానిజాంసాగర్లోనీళ్ళుఉండడం వలనఎటువంటిఇబ్బందిఉండదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నాయకులు పోచారం సురేందర్ రెడ్డితో పాటుబాన్సువాడ,బీర్కూరు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-11-2024)MADKA_times of varha main (13-2).qxd 11/26/2024 6:36 AM Page 7



# హిందూ సంస్కృతిని ఆరాధించాలి

**గరికపాటి నరసింహారావు**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

వ్యక్తి జ్ఞానంకోసంచదువుకోవాలని మహా సహస్ర అవధాని, పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రవచనకర్త, డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. అయ్యప్ప సేవా సమితి నిత్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఆధ్యాత్మిక సభలో ప్రవచనాలు బోధించారు. తల్లిదండ్రుల పేరు మీద దానధర్మాలు చేయాలని, ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంతోనిలవాలన్నారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, అందరూ ఆరాధించాలని శివునికి కార్తీకమాసంఅత్యంతప్రియమైందని అన్నారు. అందుకే అయ్యప్ప దీక్షాపరులు పవిత్రమైన మాసంగా భావిస్తారన్నారు. వైదిక ధర్మం ఎంతోగొప్పదని అందరూ అనుసరించదగ్గదని పేర్కొన్నారు. కుటుంబంలో సమస్యలు ఎదురైతే కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు .ఈకార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన దీక్షా స్వాములు, బాన్సువాడ గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు, హిందూ బంధువులు, భారీ సంఖ్యలో హాజరై ప్రవచనాన్ని శ్రద్ధగా విన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన బారాసా నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామం హైస్కూల్లో బారాస పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అరటిపండ్లుపంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం ఆహారాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. బిల్లులు పెండింగ్లో ఉండడంతో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ నిర్వాహకులకు ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. బిల్లులు విడుదల చేయని పక్షంలో బారాస ఆధ్వర్యంలోదశలవారీగాఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్పార్టీయువనాయకులు మమ్మాయిలక్ష్మణ్, నలోలసాయిలు, దొంతుల రాజుకుమార్, రాజశేఖర్, విష్ణువర్ధన్,దిలీప్, సిద్ధూ, రమేష్, తదితరులు, పాల్గొన్నారు.


# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త –మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సూరపల్లి వెంకటేష్(లవ్ లి )– వెంకటమ్మ దంపతుల కుమారుడు సూరపల్లి శ్రవణ్ కుమార్– అశ్విని దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం అయ్యప్ప నగర్ కాలనీ హయత్ నగర్లో వారి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏనుగు మంజులా రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ఏనుగు రవీందర్ రెడ్డి( కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాన్సువాడ ) మాజీ ఎమ్మెల్యే సతీమణి ఏనుగు మంజులరెడ్డి సోమేశ్వర్ గ్రామానికి చెందినబీమావిజయ–పాపయ్య కూతురు ఆద్య వివాహముసంతోష్ తో బాన్సువాడ లోని ఎస్ ఎన్ బి గార్డెన్ లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏనుగు మంజులా రెడ్డి తో పట్లోళ్ల దేవేందర్ రెడ్డి ఉద్యమ ఫోరం డివిజన్ ముఖ్య సలహాదారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ సింగ్, మైలారంభాస్కర్ రెడ్డి, నరేష్ రాథోడ్, ట్రాన్స్పోర్ట్ అధినేత చిన్న, ఫిషరీస్ జిల్లా చైర్మన్ గాదేసత్యం , మాజీ జెడ్పిటిసి కిషోర్ యాదవ్, బండిపెద్ద సాయిలు ,జామామజీద్ సెక్రటరీ సయ్యద్ మంజూర్,ఎస్సీ నాయకులు మల్లురి సాయిలు, బేగరి సాయిలు, బొప్పనిశ్రీనివాస్, తదితరులు, పాల్గొనడంజరిగింది.

# లగచర్ల బాధితులకు మద్దతుగా బిఆర్ఎస్ మహాధర్నాలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, రెడ్యానాయక్ లతో కలిసి మహాధర్నాకు హాజరు**



టైమ్స్ఆఫ్ వార్త–మహబూబాబాద్:

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, జగదీష్ రెడ్డి, అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీలు మాలోతు కవిత, బాల్క సుమన్ తదితరులతో కలిసి మహబూబాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తాలో మహాధర్నాకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లగచర్లలో ఫార్మా కంపెనీల ఏర్పాటు పేరుతో పేద దళిత, గిరిజన రైతుల భూముల్ని బలవంతంగా స్వాధీనం చేసుకుంటూ అమానుషంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఈ మహాధర్నా నిర్వహించింది. ఈ మహాధర్నాకు గిరిజనులు, రైతులు, మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలివ్వడంతో మహబూబాబాద్ దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రముఖులు పాల్గొన్నారు

# ఎరువుల డీలర్లు నిబంధనలు పాటించాలి

**వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర**


టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని రైతువేదిక నందు విత్తనాలు, ఎరువులు క్రిమిసంహారక మందుల ఆధీకృత డీలర్లు పాటించవలసిన నియమాలు తీసుకోవలసిన జాగ్రతల గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు (మధిర) స్వర్ణ విజయ చంద్ర పలు సూచనలు చేశారు. లైసెన్సు లేకుండా వ్యాపారం ప్రారంభించరాదని,లైసెన్సు గడువుకు ముందే రెన్యూవల్ చేయించుకొనుటకు తగినంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. లైసెన్సులు దుకాణంలో కనిపించేటట్లు ప్రదర్శించాలాన్నారు. దుకాణం యొక్క పేరు,డోర్ నెంబరు తప్పనిసరిగా పెయింట్ చేయించాలన్నారు. వ్యాపార సంస్థ యొక్క పేరు (నేమ్ బోర్డు) కనబడేటట్లు ప్రదర్శించవలయను మరియు పెయింటుతో వ్రాయించవలెను.స్టాక్ బోర్డ్ (నిల్వ పట్టిక ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనబడునట్లుగా ప్రదర్శించవలయను ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా అప్డేట్ స్టాక్ రిజిస్టరు బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి/సహాయ వ్యవసాయ సంచాలకులు చే సర్టిపై (సంతకం)చేయించుకోవాలని లేనిచో అమ్మకం ప్రారంభించకూడదని స్టాక్ రిజిస్టరు తప్పని సరిగా ప్రతి సంవత్సరం మార్చుకోవాలని తెలిపారు.స్టాక్ రిజిస్టరు లో ప్రొడక్ట్ వారిగా సరకు ఎవరి వద్ద కొన్నది విపులముగా ఇన్ వాయిస్ నెంబరు లేక బిల్లు నెంబరు లేదా డి.సి.నెంబరు తేదీ వారిగా వ్రాయాలని,సరుకు రాగానే తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసి తర్వాత మాత్రమే అమ్మకం ప్రారంభించాలి.ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారికి విధిగా తెలిపిన తర్వాత మాత్రమే ఎరువులు అమ్మకాలను చేపట్టలాన్నారు. ఎమ్మార్పీ(అసలు) ధరలకన్నాఎక్కువ ధరకు విత్తనాలు/ ఎరువులు/పురుగుమందులు రైతులకు విక్రయించరాదని తెలిపారు.డీలర్లు సూచించిన నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్,సోములపల్లి మానస,వ్యవసాయ విస్తరణ అధికారులు గోగుల హరికృష్ణ,నాగినేని నాగసాయి,బోనకల్,చింతకాని మండల డీలర్లు పాల్గొన్నారు.



# బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కురుమ సంఘం జిల్లా ప్రతినిధులు....

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం బొమ్మను దేవ్ పల్లి గ్రామంలో సోమవారం బీరప్పకళ్యాణ మహోత్సవానికి విచ్చేసినకురుమ కుల పెద్దలు కామారెడ్డిజిల్లాప్రధాన కార్యదర్శి కాల్వగడ్డపర్వగొండ ,నిజామాబాద్జిల్లాకురుమసంఘంఉపాధ్యక్షులుహంగార్గాఈరుగొం డ బాన్సువాడ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు గంగుల గంగారం, బాన్సువాడ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పరి గారి సరితా నర్సు గొండ అలాగే బాన్సువాడ నియోజకవర్గం కురుమయువజన సంఘం కార్యదర్శి కురుమ రఘు, బాన్సువాడ నియోజకవర్గం కురుమ యువజన సంఘం కోశాధికారి లక్క పల్లి నాగయ్య , నస్రుల్లాబాద్ మండలం కురుమ సంఘం అధ్యక్షులు కురుమ భాస్కర్ , బీర్కూరు మండల అధ్యక్షులుబాన్సువాడపీరుగొండ , బీర్కూరు మండలం కురుమ సంఘం ఉపాధ్యక్షులు లక్క పల్లి బీరుగొండ , బరంగ్ ఏడికి కురుమ సంఘం అధ్యక్షులు లక్క పల్లి శ్రీనివాస్ , బాన్సువాడ హనుమాన్ హెూటల్ సాయినాథ్ , అలాగే రాం పూర్ కురుమవిట్టల్ ,నాగారం ఎల్ఐసిబీరప్ప ,ముఖ్యఅతిథులు విచ్చేసి మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం బాన్సువాడ నియోజకవర్గం ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ సందర్శించారు.మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం కార్యాలయంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ విధానాన్ని ఆడిషినల్ కలెక్టర్ సందర్శించి పలు వివరాలను ఎంపీడీఓ రూరావత్ రమాదేవిని అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి తప్పులు లేకుండా సర్వే వివరాలను పకడ్బందీగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.పంచాయతీ సెక్రెటరీ,కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మహిళా సాధికారత, ఓబీసీ వర్గాల అభివృద్దే మా లక్ష్యం..

**టీఎస్‌సివి రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ**



టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము : రామలింగేశ్వర కాలనీ ,మండలం కీసర జిల్లా: మేడ్చల్ మల్కాజ్గిరి, రాజేశ్వరి నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుని గంజి కృష్ణ కురుమను నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మహిళా సాధికత ఓ బీసీల అభివృద్ధి లక్ష్యంగా మా సంస్థ ముందుకెళుతుందని అందులో భాగంగానే ఈ నియమాకాలను చేపడుతున్నామని తెలియజేశారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంజి కృష్ణ కురుమ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్సివి గ్రేటర్ హైదరాబాద్ టి ఎస్ సి వి అధ్యక్షుడు బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి జీ హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రాజేశ్వరి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి మహిళల బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను నాకు బాధ్యతలు అప్పజెప్పిన నర్రి స్వామి కి హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు నక్క శ్రీను, శ్రీరామ్ నరసింహ,జగన్, ,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ నూతన ఎస్సైగా శివరామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ అఫ్ వార్త – చంద్రుగొండ



చంద్రుగొండ నూతన ఎస్సైగా పి.శివరామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రుగొండ ఎస్సైగా పనిచేస్తున్న గంజి స్వప్న డ్యూటీమీట్లో భాగంగా ఝూరండ్ వెళ్తున్నారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అదనపు ఎస్సై శివరామకృష్ణ చంద్రుగొండ ఎస్సైగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
26-11-2024


# కాంగ్రెస్ దేశంలో కులగణన ఎందుకు చేపట్టలేదు

- బీజేపీ డీఎన్ఏలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక భావం ఉంది
- డెడికేటెడ్ కమిషన్ ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలి
- బీసీ గణనపై అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయాలి
- కమిషన్ కు కూర్చుందామంటే కుర్చీ లేదు... రాసుకొందామంటే పెన్ను లేదు..
- బీసీ కులగణనను ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్
- డెడికేటెడ్ కమిషన్ కు సమగ్ర నివేదిక సమర్పించిన ఎమ్మెల్సీ కవిత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గతంలో ఐదు దశాబ్దాలకు పైగా పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో కుల గణన ఎందుకు చేపట్టలేదని, బీసీ కులగణన విషయంలో ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలని, దానికి అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ కులగణనపై బీసీ వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయని, వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని అన్నారు. 55 ఏళ్ల పాటు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశంలో కులగణనను ఎందుకు చేపట్టలేదో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో చేపట్టిన కులగణ వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఆ వివరాలను బయటపెట్టించాలని రాహుల్ గాంధీకి సూచించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రూపొందించిన సమగ్ర నివేదికను సోమవారం డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బీ. వెంకటేశ్వర రావును కలిసి ఎమ్మెల్సీ కవిత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. సమాజంలో అన్ని కులాలు అభివృద్ధి చెందాలని ఆయా ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ జరగాల్సిన న్యాయం జరగలేదన్న ఆవేదన బీసీ వర్గాల్లో ఉందని తెలిపారు. రాజ్యాంగపరమైన హక్కులు కల్పించలేదన్న భావన బీసీల్లో తీవ్రంగా ఉందని తెలియజేశారు. ప్రాంతీయ పార్టీల హయాంలోనే బీసీలకు న్యాయం చేసే చర్యలు జరిగాయి. తమిళనాడులో జయలలిత అధికారంలో ఉన్నప్పుడు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు సమయంలో, తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో బీసీలకు న్యాయం జరిగిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక సాధికారతను ప్రాంతీయ పార్టీలే కల్పించడానికి చర్యలు చేపట్టాయని వ్యాఖ్యానించారు. తాము కులగణన చేపట్టబోమని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో 2021లో అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. బీజేపీ డీఎన్ఏలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక భావాలు ఉన్నాయని ధ్వజమెత్తరు. అటువంటి పార్టీలను నిలదీసి హక్కులు సాధించుకునే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడమే కాకుండా బీసీల అభివృద్ధికి ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పిందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ ను నియమించడానికి 11 నెలల పాటు ప్రభుత్వం తాత్సారం చేసిందని విమర్శించారు. డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేస్తేనే కుల గణన సాధ్యమువుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు సుప్రీం కోర్టు రెండు తీర్పులు ఇచ్చిందని, అయినా కూడా బీఆర్ఎస్ పార్టీతో పాటు అనేక బీసీ సంఘాలు ఉద్యమించే వరకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయలేదని తప్పుబట్టారు. కమిషన్ ను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటికీ కమిషన్ కు కూర్చుందామంటే కుర్చీ లేదని, రాసుకొందామంటే పెన్ను లేదని, ఎటువంటి సౌకర్యాలు లేవని, ఇలాంటి పరిస్థితుల్లో కేవలం నెల రోజుల్లోనే ఇంత పెద్ద అంశంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. డెడికేటెడ్ కమిషన్ ను స్వతంత్రంగా పనిచేయనివ్వాలని విజ్ఞప్తి చేశారు. కేవలం రాజకీయ రిజర్వేషన్లకే పరిమితం కాకుండా బీసీలకు సంబంధించిన అన్ని అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఇకపోతే ప్రణాళిక శాఖ ద్వారా ఇంటింటి సర్వే చేయిస్తున్నారని, బీసీ శాఖ బీసీల వివరాలు సేకరిస్తున్నదని, ఆ సమాచారాన్ని డెడికేటెడ్ కమిషన్ వాడుకోవాలని ప్రభుత్వం చెబుతోందని, ఇది కోర్టుల్లో నిలబడుతుందా అని అన్నది ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. బీసీలకు రిజర్వేషన్లను వ్యతిరేకించే వారు కోర్టులో కేసులు వేస్తే ఈ అంశం నిలబడుతుందా అన్న దానిపై బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణనకు సంబంధించి ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికి కూడా స్టిక్కర్లు వేయన ఇళ్లు 70 శాతం ఉన్నాయని, అత్యధిక జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాల్లో ఇప్పటికీ సర్వే పూర్తి కాకుండానే రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం సర్వే పూర్తయిందని ప్రభుత్వం ఎలా చుబుతుందని ప్రశ్నించారు. సర్వే వివరాల కంప్యుటరైజేషన్ 7 శాతం కూడా పూర్తి కాలేదని అన్నారు. బీసీ వర్గాలకు సంపూర్ణ న్యాయం జరగాలన్న ఉద్యమాన్ని తనను జైలులు వేయకముందే వెళ్లకముందే ప్రారంభించానని, భవిష్యత్తులోనూ ఉద్యమిస్తూనే ఉంటానని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు వి. ప్రకాష్, రవీందర్ సింగ్, జూలూరి గౌరీ శంకర్, పల్లె రవి కుమార్ గౌడ్, సుమిత్ర ఆనంద్, రాజీవ్ సాగర్, మఠం భిక్షపతి, ఉపేంద్ర చారి, కిషోర్ గౌడ్, శుభప్రద పటేల్, రామ్ బాబు యాదవ్, రూప్ సింగ్, రవీందర్ యాదవ్, మహేష్ యాదవ్, నారాయణ , నరహరి, నిమ్మల వీరన్న, మారయ్య, ఇంతియాజ్, పావని గౌడ్, ఓదెల్ల మాధవ్, గీత గౌడ్, మాధవి, మేఘన, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, అర్చన సేనాపతి, వరలక్ష్మి మంచాల, లలిత యాదవ్, ఈగ సంతోష్, నరేంద్ర యాదవ్, శ్రీనివాస్ పుట్టి, యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు గట్టు రామచంద్రం, బొల్ల శివశంకర్, రాజారాం యాదవ్, ఆలకుంట్ల హరి, దత్తాత్రేయ, డి. నరేష్, ఎమ్మెస్ నరహరి, జఅంబటి సుధాకర్, కుమారస్వామి, ప్రవీణ్, గోపు సదనందం, న్యాయిని నరేందర్, మధు, సుంకోజు కృష్ణమాచారి, విజయేందర్, సాగర్, సురేష్, నిమ్మల వీరన్న, మాడెపు అనిల్, లింగం, జంగయ్య పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేతో ప్రజలందరికీ సమన్యాయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో పాల్గొన్న అనంతరం మహా తో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ సర్వేతో సమగ్ర కుటుంబ సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ ద్వారా ప్రజలకు సంబంధించిన వివరాలను సేకరించి భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఎంత మంది పేదలు ఉన్నారు, ఎంత మందికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి, ఇంకా ఎంత మందికి అందాల్సి ఉంది, అనర్హులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఇతర వెనకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు,రాజకీయ,విద్య,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేసేలా ఈ డేటాను ప్రభుత్వం వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలో ఈ డేటా ఆధారంగానే ఖరారు చేయనున్నారని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే చివరి దశలో ఉందని తెలిపారు. సమగ్ర సర్వేపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని హితవు పలికారు.

## వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ అవిలయ్య



టైమ్స్ అఫ్ వార్త, నాగారం

సూర్యాపేట – జనగామ జాతీయ రహదారిపై ఎస్ఐ అవిలయ్య వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించినా పత్రాలను వెంట తీసుకరావాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అతి వేగంతో వాహనాలు నడిపి ప్రమాదల బారిన పడొద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ వీరన్న తదితరులున్నారు.

## తొలి ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి

**వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**




టైమ్స్ఆఫ్ వార్త–వర్ధన్నపేట:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సాగుతున్న ప్రజాపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయన్న నమ్మకాన్ని పేద, మధ్య తరగతి ప్రజల్లో భరోసా కల్పించిందన్నారు. ఏడాది ప్రజా పాలనలో రెండు లక్షల రైతుల రుణమాఫీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలపై ఆర్థికంగా వంట గ్యాస్ సిలిండర్ ధర భారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రూ.500 రూపాయలను అందిస్తుందని చెప్పారు. పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య చికిత్సను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను, రైతులకు సన్న వడ్లకు రూ.500 రూపాయలను బోనస్ గా అందజేస్తున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ తొలి ఏడాదిలో ప్రజా ప్రభుత్వం పాలన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. డిసెంబర్ 9వ తేదీన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభించడం ఉద్యమ ఆకాంక్షలను గౌరవించేందుకు రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యమకారులు, మేధావులు స్వాగతిస్తున్నారు. డిసెంబర్ 1 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో జరిగే ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గురుకుల విద్యార్థిని శైలజ మృతి

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంకిడి గురుకుల విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందారు. సెప్టెంబర్ 30న కుమ్రం భీం జిల్లా వాంకిడి పాఠశాలలో కలుషిత ఆహారం తిని 64 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో పరిస్థితి విషమంగా ఉన్న శైలజ సహా ఇద్దరు విద్యార్థులను నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శైలజ మినహా ఇద్దరు విద్యార్థులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. శైలజ కోలుకోకపోవడంతో డాక్టర్లు వెంటిలేటర్‌పై చికిత్సను కొనసాగించారు. అయినా ఆమె ఆరోగ్యం ఎంత మాత్రం మెరుగుపడలేదు. దాదాపు 25 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై ఉన్న శైలజ సోమవారం కన్నుమూశారు. శైలజ మృతికి ముమ్మాటికీ రేవంత్ ప్రభుత్వమే కారణం : హరీష్ రావు

రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు ఎక్స్ వేదికగా కన్నీటి నివాళి అర్పించారు. మీ ప్రాణాలు బలి తీసుకున్న పాపం.. ఈ దుర్మార్గపు కాంగ్రెస్‌ను వెంటాడుతదని, 25 రోజులుగా నువ్వు వెంటిలేటర్ మీద అనుభవించిన నరకానికి ప్రభుత్వమే జవాబుదారీ..ఆ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చిందు సిఎం అంటూ ట్వీట్ చేశారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయటం కలిచి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారిందని, తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం అని వ్యాఖ్యానించారు.

## యోగ ఇన్‌స్పెక్టర్ల నియామకం

టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్:




వరంగల్ జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో కొత్తగా యోగా ఇన్‌స్ట్రక్టర్లను డిపార్టుమెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ విభాగంలో ఎంపికైన యోగా ఇన్‌స్ట్రక్టర్లకు అపాయింట్‌మెంట్ లెటర్లను రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రమీలా దేవి జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్టుమెంట్ ఇన్‌చార్జి మైదం రాజు, డీపీఎం జి.రాజు పాల్గొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో కొత్తగా ఎంపికైన యోగా ఇన్‌స్ట్రక్టర్లు గర్భవతులు, రోగులు, మానసిక రోగులకు యోగా నేర్పిస్తారని ఆర్‌డీడీ తెలిపారు. వరంగల్ జిల్లాలో ఆయుష్మాన్ పరిధిలో ఎంపికైన యోగా ఇన్‌స్ట్రక్టర్లు ఎంజీఎం హోమియో విభాగంలో ఎస్.ప్రేమలత, ఆంజనేయులు, ఎంజీఎం యూనానీ విభాగంలో మౌనిక, వశిష్ట, రాంచంద్రాపురంలో రజిత, రామకృష్ణ, సన్నూరులో విష్ణు, కల్పన, ఎల్కుర్తిలో మహేష్, మేఘన, నల్లబెల్లిలో మానస, బుధరావుపేట నసీఫ, ఇటుకాలపల్లిలో వినోద ఎంపికయ్యారని వారికి నియామకపత్రాలు అందజేసినట్లు ఆమె తెలిపారు.

## ఓటిటిలోకి వచ్చేస్తున్న 'లక్కీ భాస్కర్'

మహానటి, సీతా రామం వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు సినీ ప్రియులలో పేరు తెచ్చుకున్న హీరో దుల్కర్ సల్మాన్. ఇప్పుడు కొత్త సినిమా లక్కీ భాస్కర్ తో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన చిత్రం లక్కీ భాస్కర్. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై తెరకెక్కించారు. ఈ సినిమా కథ, కథనం తో వెంకీ అద్భుతంగా తీశారు. ఇక హీరో దుల్కర్ సల్మాన్ తనదైన యాక్టింగ్ తో తెలుగు సినీ ప్రేక్షకులను మెప్పించాడు. దీంతో సినిమా చుసిన ప్రతి ఒక్కరు సూపర్ హిట్ అంటూ చెప్పడంతో సినిమా చూసేందుకు ప్రేక్షకులు థియేటర్కు పరుగుపెట్టారు.

## కేయూ పరిధిలోని విద్యార్థులకు ఇన్ స్టంట్ పరీక్షలు నిర్వహించాలి

**పి.డి.ఎస్.యు. ధర్నా, కె.యు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి కి వినతిపత్రం**




టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్:

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎల్.ఎల్.బి, ఎఎల్ఎం, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తి విద్య కోర్సులలో అన్ని సబ్జెక్టులు పాసై, చివరి సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులందరికీ ఇన్స్ స్టంట్ పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల విలువైన విద్యా సంవత్సరం వృధా కాకుండా చూడాలని కోరుతూ సోమవారం కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్లింగ్ ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. గతంలో కాకతీయ యూనివర్సిటీ ఇయర్ వైస్ గా పరీక్షలు నిర్వహించినప్పుడు విద్యార్థుల విలువైన విద్యా సంవత్సరం వృధా కాకుండా ఫైనల్ ఇయర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించేది. ప్రస్తుతం సెమిస్టర్ పరీక్ష విధానాన్ని అనుసరిస్తుండటం వలన ఫైనల్ సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్ళీ పరీక్ష రాసి పాస్ కావాలంటే ఒక సంవత్సర కాలం పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.ఎమ్, డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ ,ఫైనల్ సెమిస్టర్ లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయితే మళ్లీ సెమిస్టర్ పరీక్షలు వచ్చేంతవరకు సంవత్సరకాలం ఎదురు చూస్తూ, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో నిర్వహించే వివిధ ఎంట్రన్స్ లను రాసుకునే అవకాశం విద్యార్థులకు లేకుండా పోతున్నదని తెలిపారు. కాబట్టి విశ్వవిద్యాలయాల అధికారులు విద్యార్థుల విలువైన సంవత్సర కాలం వృధా కాకుండా ఎల్.ఎల్.బి, ఎల్ఎల్.ఎమ్, డిగ్రీ పీజీ ఇతర వృత్తి విద్య కోర్సులలో ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, రాష్ట్ర నాయకులు వెంకటేష్, కావ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అనూష, బాలకృష్ణ, పూజిత, హేమ, సంగీత, అఖిల, ఉమేష్, ఉదయ్, శ్రీకాంత్, రవీందర్, అపర్ణ జ్యోతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

TIMES OF VARTHA (26-11-2024)MADKA_times of varha main (13-2).qxd 11/26/2024 6:36 AM Page 9



## అదానీ 100 కోట్లు తిరస్కరణ

(మొదటి పేజీ తరువాయి)..

నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులతో కలిసి సీఎం మాట్లాడారు. అదానీ గ్రూప్‌నకు సంబంధించి దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న నేపథ్యంలో%ఞ%ఆ గ్రూప్ నుంచి తమ ప్రభుత్వం నిధులు స్వీకరించిందంటూ పలువురు ఆరోపిస్తున్నారని రేవంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అయితే తాము ఏ టెండర్లయినా, ఎలాంటి ప్రాజెక్టులయినా నిబంధనల మేరకే ఆయా సంస్థలకు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. ఆ క్రమంలోనే రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా అదానీ నుంచి పెట్టుబడులను ఆహ్వానించా మని చెప్పారు. ఈ రకంగా ఒక్క అదానీయే కాదు, అంబానీ, టాటా%ఞ% ఇలా ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకునే హక్కుందని వివరించారు. ఎంతో గొప్ప సంకల్పంతో తాము స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. తద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తామని చెప్పారు. సదుద్దేశంతో ప్రారంభించిన ఈ యూనివర్సిటీ వివాదాల పాలవటం తమకు ఇష్టం లేదన్నారు. అందుకే అదానీ గ్రూప్ ఇచ్చిన విరాళాన్ని తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. ఆ గ్రూప్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని తనకు, మంత్రులకు ఇచ్చినట్టు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఫండ్ కిందే అదానీ గ్రూప్ విరాళాన్ని ప్రకటించిందని వివరించారు. ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలోకి బదిలీ చేయొద్దంటూ లేఖలో పేర్కొన్నామని వెల్లడించారు. సర్కారు ఖాతాల్లోకి ఎవరి నుంచి ఎలాంటి డబ్బూ రాలేదని స్పష్టం చేశారు. అందువల్ల ప్రభుత్వాన్ని అనవసర వివాదాల్లోకి లాగొద్దంటూ సీఎం ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు హితవు పలికారు.

### అంటకాగింది కేసీఆర్ సర్కారే

అదానీకి సంబంధించిన అంశాలపై బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తెగ మాట్లాడుతు న్నారనీ, వాస్తవానికి కేసీఆర్ సర్కారు గతంలో ఆ గ్రూప్‌నకు ఎన్నో ప్రాజెక్టులను ఇచ్చిందని సీఎం గుర్తు చేశారు. ఆ రకంగా అదానీతో బీఆర్ఎస్ ప్రభుత్వం అంటకాగిందని విమర్శించారు. ఆ పార్టీకి చెందిన నేతలు అదానీ వద్ద కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. గతంలో అదానీకి చెందిన ప్రత్యేక విమానంలో ఆడంబరంగా తిరిగింది బీఆర్ఎస్ నేతలేనని గుర్తు చేశారు. పెట్టుబడుల విషయంలో ఎవరికీ అయాచిత లబ్ది చేకూర్చబోమని స్పష్టం చేశారు.

## హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు

(మొదటి పేజీ తరువాయి)..

ఇచ్చిన భూకేటాయింపులు రద్దు చేస్తున్నట్టు పేర్కొంది. ఈ పిటిషన్‌లో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం గతంలో ఇచ్చిన అన్ని మధ్యంతర ఉత్తర్వులు ప్రస్తుత తీర్పునకు లోబడి ఉంటాయని స్పష్టం చేసింది. దీంతో జర్నలిస్టుల వరకు మేలు చేసేలా గతంలో మాజీ సీజేఐ ఎన్‌వి రమణ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు వీగిపోనున్నాయి. ఈ తుది తీర్పు వెలువరించడాన్ని తాము సముచితంగా భావిస్తున్నట్టు సీజేఐ ధర్మాసనం తెలిపింది. సొసైటీ సభ్యులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్‌తో సహా వారు చెల్లించిన డిపాజిట్ అమౌంట్‌ను వడ్డీతో సహా తిరిగి ఇచ్చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అలాగే దేశ అభివృద్ధి కోసం పాటుపడే వారికి(స్పోర్ట్స్, ఎమినెంట్ పర్సనాలిటీ) స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి అబ్జర్వేషన్లు చేసింది. ఫైనల్‌గా ఈ కేసులో ఇప్పటి వరకు దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు స్పష్టం చేసింది.

## కుల గణన కమిషన్‌కు నివేదిక అందజేసిన ఎమ్మెల్సీ కవిత

### 35 పేజీలతో 20 డిమాండ్లతో నివేదిక సమర్పణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బీసీ కులగణనకు సంబంధించిన నివేదికను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుల గణన కమిషన్ కు నివేదికను అందజేశారు. ఇందులో భాగంగా 35 పేజీలకు కూడిన 20 డిమాండ్లను ప్రస్తావిస్తూ డెడికేటెడ్ కమిషన్ కు సమర్పించిన నివేదికలోని డిమాండ్లు, ముఖ్య అంశాలు ఈ విధంగా ఉన్నాయి.తెలంగాణలో జరుగుతున్న సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించేలా కమిషన్ ప్రభుత్వానికి సూచించాలి. జాతీయ స్థాయిలో జరిగే జన గణనలో బీసీల గణనను కూడా చేపట్టేలా కమిషన్ నివేదికలో సిఫారసు చేయాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ నివేదిక సమర్పించాలి.విద్యా, ఉద్యోగావకాశాలలో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను బీసిల జానాభా దామాషా ప్రకారం పెంచేందుకు కమిషన్ సిఫారసు చేయాలి. చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు జరిపేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కమిషన్ సిఫారసు చేయాలి.ప్రతి ఆర్థిక సంవత్సరం తప్పనిసరిగా బిసీ సబ్ ప్లాన్ అమలు జరిపేలా ప్రభుత్వాలకు కమిషన్ సిఫారసు చేయాలి. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వానికి కమిషన్ సూచించాలి. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా ఉండేలా కేంద్ర ప్రభుత్వానికి కమిషన్ సూచించాలి. ఎంబీసీ, సంచార జాతుల వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు జరిపేలా ప్రభుత్వానికి కమిషన్ సిఫారసు చేయాలి. అత్యంత వెనుకబడిన కులాల (ఎంబీసీల) ఆర్థిక స్వావలంబనకు ప్రత్యేక చర్యలు తిసుకునేలా, ప్రస్తుతం ఉన్న ఎంబీసీ కార్పోరేషన్ కు అవసరమైన నిధులు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ సిఫారసు చేయాలి. సంచార జాతుల వారికి స్థిర నివాసాలు, ఉపాధికి ప్రభుత్వం చర్యలు చేపట్టేలా ప్రభుత్వానికి కమిషన్ సిఫారసు చేయాలి.బీసీ విద్యార్థులకు ఫిజు రీయెంబర్స్మెంట్ నిరాటంకంగా అందించేలా, విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందేలా ప్రభుత్వానికి కమిషన్ సూచించాలి. ఈనాటికీ కూడా ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో కనీస ప్రాతినిధ్యం దక్కని ఎంబీసీ, సంచార కులాలకు వారి జనాభా దామాషాను అనుసరించి, వారికి న్యాయంగా విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో దక్కవలసిన రిజర్వేషన్లు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కమిషన్ సిఫారసు చేయాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలో బీసీ కమిషన్ ద్వారా బిసి ఎన్యుమరేషన్ అన్నారు మరో వైపు ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా డోర్ టు డోర్ సర్వే అన్నారు. తాజాగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా స్థానిక సంస్థల్లో బిసీల రిజర్వేషన్ల పెంపు కోసం విచారణ జరిపిస్తున్నారు. ఈ మూడింటి మధ్యలో స్పష్టత లేక ప్రజల్లో గందరగోళం నెలకొనడంతో ఈ గందరగోళానికి ప్రభుత్వం తొలగించేలా కమిషన్ సూచించాలి. సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల ప్రకారం ఓబిసి రిజర్వేషన్లకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ప్రకారం కుల గణన చేయాలి. అయినా తెలంగాణలో ప్రభుత్వం మాత్రం కుల గణన కోసం డెడికేటెడ్ కమిషన్ వేయకుండా రెగ్యులర్ బీసీ కమిషన్ కే ఆ బాధ్యతలు ఇచ్చింది. ఇది సహజంగానే కోర్టులు ఒప్పుకోని పద్ధతి. కోర్టులో బీసీ సంఘాలు ఛాలెంజ్ చేయగా కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ వేయవలసిన పరిస్థితి వచ్చింది. కాబట్టి డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదిక స్థానిక సంస్థల్లో బిసీల రిజర్వేషన్ల పెంపుదలకు దోహద పడేలా రూపొందించాలి అని కమిషన్ కు విజ్ఞప్తి. ప్రభుత్వం ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ద్వారా నిర్వహిస్తున్న సర్వే ప్రశ్నావళి మీద ప్రజల్లో చాలా అభ్యంతరాలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వమే వాటిని నివృత్తి చేసే విధంగా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలి. సర్వే మెథడాలజీ, టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ లను ప్రజలకు వివరించాల్సిందిగా కమిషన్‌ను కోరుతు న్నాము. ప్రభుత్వం కుల గణనకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి స్థాయిలో సమకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ సూచించాలి. సామాజిక ఆర్థిక జనాభా లెక్కలు – 2011 వైఫల్యాల నుండి నేర్చుకుని, కులాల వారీ గణనను కేంద్ర ప్రభుత్వ ఇష్టానికి వదిలి వేయడానికి బదులుగా జనాభా గణన చట్టం, 19,48ని సవరించాలి. సాధారణ జనాభా గణనలో భాగంగా కులాన్ని సెన్సస్ కమీషనర్ మాత్రమే లెక్కించాలి, ప్రశ్నాపత్రానికి కొన్ని సంబంధిత ప్రశ్నలు జోడించబడతాయి.

# పెట్రేగిపోతున్న రియల్ దందా...

- అనుమతులతో సంబంధం లేకుండా వ్యవహారం
- ప్లాట్లుగా ఏర్పాటు చేసి పూర్తిగా అమ్మేస్తున్నారు
- సంవత్సరం నుంచి ప్లాట్ల అమ్మకాలు జరుగుతున్నాయి
- సంబంధిత అధికారులే ప్రోత్సహిస్తున్నారన్న అనుమానం
- అందువల్లే విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వ్యవహారం కొనసాగుతోంది
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియల్ వ్యాపారస్తులు
- ఖిలా వరంగల్ నక్కలపల్లి శివారులో తతంగం
- నాలుగు ఎకరాల్లో ప్లాట్లు పూర్తిగా విక్రయించారని వ్యక్తమౌతున్న అనుమానాలు



అనుమతులు లేకుండా ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూమి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల పరిధిలో నక్కలపల్లి శివారులో ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్లాట్లు విక్రయిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం నక్కలపల్లి రహదారిలో తౌడ్ ఫ్యాక్టరీ సమీపంలో దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో లేఅవుట్ పర్మిషన్ తో సంబంధం లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో కస్టమర్లకు ప్లాట్లను విక్రయించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సంవత్సర కాలం నుంచి ఈ తతంగం కొనసాగుతున్నప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి సమాచారం వెళ్లే లేదంటే ఎవరు నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలేసి ఎవరి



ఇష్టానికి వారు వ్యవహరిస్తూ, లాభాలు ఘడిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల దందాలో అధికారుల భాగస్వామ్యం ఉండడం వల్లే, ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయన్న అనుమానాలు వినిపిస్తున్నాయి. వరంగల్ జిల్లా పరిధిలో సామాన్యులు కనీసం ఇంటి స్థలం కోసం ఆలోచించాల్సిన పరిస్థితి లేని విధంగా స్థలాలకు ధరలు పెరిగిపోతున్నాయి. ధనవంతులు మాత్రమే అదృష్టవంతులు అని నిర్ధారించిన విధంగా స్థలాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇప్పటివరకు వరంగల్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా పోతున్నా అనడానికి ఇదొక నిదర్శనంగా భావించవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా వ్యవహరిస్తూ, అడ్డగోలుగా సొమ్ము చేసుకుంటున్న వారి ఆగడాలకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కారణంగా ఇతరులు సంపాదిస్తున్న అడ్డగోలు సంపాదనను చూసి, చుట్టుప్రక్కల వ్యవసాయం చేస్తున్న రైతులు వారిని చూసి ఆకర్షితులై, వారు కాస్త రియల్ ఎస్టేట్ వ్యాపారుల దారిలోనే పయనించే ప్రమాదం కనిపిస్తుంది. అలాంటప్పుడు భవిషత్ కాలంలో వ్యవసాయం అనేది ఒక చరిత్రగా మిగిలిపోయే ప్రమాదం ఉందని గుర్తించి, సంబంధిత అధికారులు సంఘటన స్థలంపై పర్యవేక్షణ కొనసాగించి, నిబంధనలను గాలికి వదిలి ఇష్టానికి వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటూ వ్యవసాయ భూములను, వ్యాపార ప్రాంతాలను పరిరక్షించాల్సిందిగా రైతన్నలు కోరుతున్నారు.

# తవ్వుతున్న గ్రావెల్ ఎటు తరలిస్తున్నారో..?

(మొదటి పేజీ తరువాయి)..

ఎవరైనా సంఘటన స్థలానికి వెళ్లి సమాచారం అడిగితే వివరించేందుకు ఇరిగేషన్ శాఖకు సంబంధిత లస్కర్ అనే బాధ్యుడు అక్కడ కనిపించకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. ప్రశ్నించే వారు లేకుండా, నిబంధనల ప్రకారం కొనసాగించేలా ఆదేశించే వారు లేకుండా, గ్రామస్తులు తవ్వకాలను అడ్డుకోవాలని చూస్తే, కేసులు పెడుతూ ఇలాంటి వ్యవహారం కొనసాగించడంతో నిజాం పాలనకు నిదర్శనంగా తవ్వకాల నిర్వహణ కల్పిస్తోంది.




మాయమవుతున్న కెనాల్ కట్ట



శిదిలమౌతున్న కెనాల్ కట్ట

### తవ్వకాల నిర్వాహణలో ఎవరి వాటా ఎంత.....?


సంగెం మండల పరిధిలో కొనసాగుతున్న మొరం తవ్వకాల నిర్వాహణలో ఎవరి వాటా ఎంత....? అన్న సంగతి మండల పరిధిలో చర్చనియాంశంగా మారింది. అధికారిక ఆర్డర్ ప్రకారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటలలోపే రవాణా నిలిపివేయాలి. అలాంటప్పుడు సంగెం మండల పరిధిలో సమయం సందర్భం లేకుండా తవ్వకాల 24 గంటలు రవాణా చేస్తున్నప్పుడు ఎవరు ఎందుకు బాధ్యతగా వ్యవహరించడం లేదు....? సంబంధిత అధికారులు ఎందుకు పట్టింపు చేయడం లేదు...? స్థానిక ప్రజాప్రతినిధులు వారిని అడ్డుకుని నిబంధనలు ఎందుకు గుర్తు చేయడం లేదు..? రాత్రింబవళ్లు కొనసాగిస్తున్నారు రవాణా కారణంగా స్థానికులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో ప్రతి ఒక్కరికి తెలిసినప్పటికీ, అడు కోకపోవడంతో ప్రతి ఒక్కరు ఈ నిర్వహణలో భాగస్వామ్యులై ఎవరి భాగం వారు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత ఇరిగేషన్ అధికారి ఈఈ సీతారాం అధికారిని వివరణ కోరగా టెక్స్ టైల్ పార్కుకు మొరం తరలించేందుకు ఈనెల 28వ తేదీ వరకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. పది లారీలు ఉదయం సమయంలోనే ఒక్కొక్క లారీ 2 ట్రిప్పులు మాత్రమే తరలించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా రవాణా ముగించాలని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. నిత్యం రవాణా కొనసాగిస్తూ రాత్రింబవళ్లు తేడా లేకుండా, ప్రజలను ఇబ్బంది పెడుతూ, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తూ రవాణా కొనసాగిస్తున్నారు. ఇట్టి విషయమై మండల పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆధారంగా తీసుకుంటే నిజానిజాలు నిర్ధారించుకునే అవకాశం ఉంటుంది.



రాత్రిళ్ళు రవాణా చేస్తున్న టిప్పర్ లారీ



భయపడుతూ చూస్తున్న స్థానికులు



### కెనాల్ కట్ట పూర్తిగా లూటీ....

ప్రతి అవసరాలకు ఎస్సారెస్పీ కెనాల్ కట్ట టార్గెట్గా తీసుకొని, తవ్వకాలు కొనసాగిస్తూ ఉంటారు. దీంతో ఎస్సారెస్పీ కెనాల్ రక్షణ కోసం ఏర్పాటు చేసిన కట్ట పూర్తిగా చదును చేస్తూ, లూటీ చేస్తున్నారు. ఇదేంటని ఎవరు ప్రశ్నించినా ఇరిగేషన్ శాఖ నుంచి అధికారికంగా ఆర్డర్ తీసుకువచ్చామని నిర్వాహకులు బెదిరింపులకు గురి చేస్తున్నారు. రక్షణ కోసం పోసిన కట్ట చదును చేయడం పట్ల ఎస్సారెస్పీ కెనాల్ కాలువకే రక్షణ లేకుండా పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో స్థానికులు ప్రశ్నించాలంటే కేసులు పెడుతున్న కారణంగా భయపడుతున్నప్పుడు, నిర్వాహకులకు నిబంధనలు చెప్పడానికి అందుబాటులో శాఖకు సంబంధించిన బాధ్యులు లేకపోవడంతో ఎవరి ఇష్టానికి వారు తవ్వుతూ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఇట్టి విషయమై సంబంధిత ఇరిగేషన్ అధికారులే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఇచ్చిన పర్మిషన్ ప్రకారమే నిర్వాహకులు వ్యవహరించారా...? లేదా అన్న విషయమై సంబంధిత అధికారులు విస్తృతంగా పర్యవేక్షణ కొనసాగించి, కెనాల్ కట్టను పరిరక్షించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

### ఎమ్మార్వోకి పర్మిషన్ కాపీ పంపించకపోవడం పట్ల అంతరార్థమేంటి....?

సంగెం మండలం రెవెన్యూ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రావెల్ తవ్వకాల కోసం పర్మిషన్ జారీ చేస్తే, కనీసం తహసిల్దార్ అధికారికి కాన్సెంట్ కాపీ పంపించకపోవడం పట్ల అంతరార్థం ఏమిటన్న విషయం మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది. సంఘటన స్థలాన్ని గమనించి సంబంధిత రెవెన్యూ కార్యాలయానికి సమాచారం ఇస్తే, ఎమ్మార్వోకే కాన్సెంట్ కాపీ పంపించిన పాపాన పోలేదని, ఎస్సై నరేష్ ద్వారా పర్మిషన్ ఉన్నట్లు తెలిసిందన్నారు. పర్మిషన్ తోనే గ్రావెల్ తవ్వుతున్నారా....? అంటూ ఎవరైనా ప్రశ్నిస్తే తెలియదన్న బదులు ఇవ్వడానికి ఇబ్బంది పడుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు.

### 15 మంది వేటగాళ్ళతో పహారా...

ప్రభుత్వ ఆదేశానుసారం గ్రావెల్ తరలిస్తున్నప్పుడు, నిర్వాహ కులు 15 మంది వేటగాళ్లతో పహారా చేయడం ఎందుకు....? ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యానికి పాల్పడే విధంగా వారిని ఎందుకు ఏర్పాటు చేసుకున్నారు....? ఇలాంటి వారికి అటు ప్రభుత్వం, ఇటు పొలిటికల్ ఎందుకు ప్రోత్స హిస్తున్నారని స్థానికుల ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ వారు జారీచేసిన ప్రకారం రాత్రింబవళ్లు తవ్వకాలు నిర్వహించడం పట్ల స్థానికులకు ఏదైనా జరగరాని ప్రమాదం చోటు చేసుకుం టే బాధ్యులు ఎవరని అంటున్నారు. ప్రశ్నించాలని చూస్తే కొం తమంది వేటగాళ్లను పెట్టి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని ఎవరు అడ్డుకోవాలని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత స్థానిక అధికారులు జరుగుతున్న తవ్వకాల ప్రక్రియపై చొరవతీసుకుని, తవ్వకాల నిర్వహణపై దృష్టి పెట్టి టెక్స్ టైల్ పార్కుకు పంపించకుండా అమ్మకాలు చేస్తున్నారన్న సందర్భం పై విచారణ కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే పేరును కావాలనే వాడుతున్నారా.....?

తవ్వకాల నిర్వాహణపై జరిగిన ఘటనలో భాగంగా గ్రామస్తులపై నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన ఎమ్మెల్యే దృష్టికి వెళ్లిందన్న విషయం నిజమేనా...? లేక కావాలని ఎమ్మెల్యే పేరును వాడుతున్నారా.....? అన్న విషయం సందిగ్ధంగా మారింది. అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమలను పంపిణీ చేస్తూ, దేశం గర్వించదగ్గ విధంగా నియోజకవర్గ పరిధిలో టెక్స్ టైల్ పార్కు తీసుకువచ్చి, రేపటి భవిష్యత్తులో ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే పేరును ఉద్దేశ్య పూర్వకంగా వాడుకుంటున్నారన్న వాదన వ్యక్తం అవుతుంది. ఇట్టి విషయమై నిజానిజాలను చేదించి, ఎమ్మెల్యే పేరును వాడుకోవాలని చూస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కోరుతున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066